జాతీయ తెలుగు దినపత్రిక

# తెహల్కా

ప్రతి వార్త సంచలనం

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 93 | ఆదివారం 10 మే 2026 | పేజీలు : 8 | వెల : 2/-

## కేరళ సీఎం అభ్యర్థిపై కొనసాగుతున్న ఉత్కంఠ

తేహేల్కా న్యూస్: కేరళ సీఎం ఎవరవుతారే విషయంలో ఉత్కంఠ కొనసాగుతోంది. కేరళ కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎంపిక పంచాయతీ ప్రస్తుతం ఢిల్లీకి చేరింది. ముఖ్యమంత్రి ఎవరనేది తేల్చేందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి రాహుల్ గాంధీ కూడా హాజరయ్యారు.




## తన నివాసంలో నిరాహారదీక్షను ప్రారంభించిన వి.హనుమంతరావు

-బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ వీహెచ్ నిరాహారదీక్ష

-బీసీల అభ్యున్నతి జరగాలంటే.. వారి జనాభా ఎంత ఉందో తెలియాలన్న వీహెచ్

-తన లేఖలకు కేంద్రం నుంచి స్పందన రాకపోవడంతో దీక్షకు దిగిన వీహెచ్



తేహేల్కా న్యూస్: తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ఆమరణ నిరాహారదీక్షను ప్రారంభించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆయన దీక్షకు దిగారు. బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆయన దీక్షను ప్రారంభించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా -2లో..

## ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణే సరిపోదు

- ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని సవాళ్లు
- పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు అభివృద్ధి చేయాలన్న సీఎం
- నగరాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా అభివృద్ధిని మూడు విభాగాలుగా విభజించుకున్నట్లు వెల్లడి



తేహేల్కా న్యూస్: హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని అన్నారు. అండర్‌పాస్, సర్ఫేస్ ఎలివేటెడ్ అనే త్రీ లెవల్ విధానాన్ని -2లో..

## మోదీ పర్యటన నేపథ్యంలో నేడు ట్రాఫిక్ ఆంక్షలు

-2,000 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు

-సభా ప్రాంగణానికి డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులను తీసుకురావడంపై నిషేధం

-మధ్యాహ్నం 1 నుంచి రాత్రి 9 వరకు అమల్లో ట్రాఫిక్ ఆంక్షలు

తేహేల్కా న్యూస్ : హైదరాబాద్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో రేపు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి వెల్లడించారు. పరేడ్ మైదానంలో నిర్వహించనున్న సభను ప్రశాంతంగా నిర్వహించడానికి దాదాపు 2,000 మంది పోలీసులతో భారీ




## భూముల ధరల సవరణ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల పనివేళలపై మంత్రి పొంగులేటి ఆదేశం



-భారీగా హెచ్చుతగ్గులున్న ధరలను క్రమబద్ధీకరించాలని సూచన

-పని వేళలను సవరించాలన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

-రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచన

తేహేల్కా న్యూస్: తెలంగాణలో భూముల ధరలను సవరించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న భూముల ధరలను క్రమబద్ధీకరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అలాగే పనివేళలు సవరించాలని కూడా నిర్ణయించారు. రిజిస్ట్రేషన్లకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చే -2లో..

## తెలంగాణలో పర్యటన.. ప్రధాని మోదీకి కవిత బహిరంగ లేఖ




-తెలంగాణ ప్రయోజనాల కోసం నాలుగు అంశాలను పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి

-పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వాలని విజ్ఞప్తి

-ఓబీసీ ఉపకోటాతో మహిళా రిజర్వేషన్ బిల్లు తిరిగి ప్రవేశపెట్టాలన్న కవిత

## నిన్న రాత్రి మూసీలో పడిపోయిన మహిళను కాపాడిన హైడ్రా సిబ్బంది

-గోల్నాక, భాగ్యనగర్ ప్రాంతంలో మూసీలో పడిన మహిళ

-ఈరోజు ఉదయం 10 గంటల తర్వాత మహిళను గుర్తించిన స్థానికులు

-సమాచారం అందగానే 16 నిమిషాల్లో రంగంలోకి దిగిన హైడ్రా




తేహేల్కా న్యూస్: హైదరాబాద్‌లోని అంబర్‌పేట, గోల్నాక సమీపంలో మూసీలో పడిన ఓ మహిళను హైడ్రా కాపాడింది. మహిళను తమ సిబ్బంది కాపాడినట్లు హైడ్రా 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేసింది. ఈరోజు ఉదయం 10.51 గంటలకు హైడ్రా కంట్రోల్ రూమ్‌కు ఫోన్ వచ్చిందని, పదహారు నిమిషాల్లోనే అంటే, 11:07 గంటలకు హైడ్రా బృందాలు అక్కడకు చేరుకున్నట్లు తెలిపింది. -2లో..

## తెలంగాణ రవాణా శాఖ కీలక నిర్ణయం..

- 17 లైసెన్స్ సేవలు ఇక ఆన్‌లైన్‌లోనే!
- ఆర్టీవో కార్యాలయాలకు వెళ్లకుండానే లైసెన్స్ సేవలు
- ఆధార్‌తో ఇంటి నుంచే లైసెన్స్ పనులు పూర్తి చేసుకునే అవకాశం
- లైసెన్స్ రెన్యూవల్, డూప్లికేట్ వంటి కీలక సేవలు ఆన్‌లైన్‌లోనే
- త్వరలో 'నెక్స్ట్‌జెన్ ఎం-పరివాహన్' యాప్‌లోనూ ఈ సేవలు



తేహేల్కా న్యూస్ తెలంగాణలోని వాహనదారులకు రాష్ట్ర రవాణా శాఖ భారీ ఊరట కల్పించింది. డ్రైవింగ్ లైసెన్స్‌కు సంబంధించిన 17 రకాల సేవలను పూర్తిగా ఆన్‌లైన్‌లోకి తీసుకొస్తూ 'ఫేస్‌లెస్' విధానాన్ని ప్రారంభించింది. ఇకపై చిన్న చిన్న పనుల కోసం ఆర్టీవో కార్యాలయాల చుట్టూ గంటల తరబడి తిరగాల్సిన అవసరం లేదని, ఆధార్ ధ్రువీకరణ ద్వారా ఇంటి నుంచే ఈ సేవలను పొందవచ్చని రవాణా శాఖ కమిషనర్ డాక్టర్ కె. ఇలంబర్తి తాజాగా ఒక ప్రకటనలో తెలిపారు. పారదర్శకతను పెంచడం, సేవలను వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కొత్త విధానం ద్వారా లెర్నర్ లైసెన్స్‌లో పేరు, చిరునామా, ఫొటో, సంతకం మార్పులు, డూప్లికేట్ లెర్నర్ లైసెన్స్ జారీ వంటివి సులభంగా చేసుకోవచ్చు. 2లో..

## విజయ్ కి మళ్లీ మద్దతు ప్రకటించిన ఐయూఎంఎల్...

- 120కి పెరిగిన టీవీకే బలం

-తమిళ రాజకీయాల్లో వీడిన ఉత్కంఠ... విజయ్ సీఎం పీఠం ఖరారు

-ఒకరోజు వ్యవధిలో మాట మార్చి మళ్లీ మద్దతిచ్చిన పార్టీ

-ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్‌ను కలవనున్న విజయ్



తేహేల్కా న్యూస్: తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) మద్దతు ప్రకటించడంతో, విజయ్ కూటమి బలం 120కి చేరింది. నిన్న ఉదయం మద్దతు ప్రకటించి, సాయంత్రానికి మాట మార్చి గందరగోళం సృష్టించిన ఐయూఎంఎల్, చివరికి శనివారం నాడు టీవీకే పార్టీకి మద్దతిస్తున్నట్లు గవర్నర్‌కు లేఖ అందించింది. -2లో..

## తన నివాసంలో నిరాహారదీక్షను ప్రారంభించిన వి.హనుమంతరావు

మొదటి పేజీ తరువాయి:
తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ఆమరణ నిరాహారదీక్షను ప్రారంభించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆయన దీక్షకు దిగారు. బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆయన దీక్షను ప్రారంభించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీల అభ్యున్నతి జరగాలంటే, ముందుగా వారి జనాభా ఎంత ఉందో స్పష్టంగా తెలియాలని వీహెచ్ వాదిస్తున్నారు. జనగణనలో బీసీ కులాలను కూడా లెక్కించడం ద్వారానే విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన న్యాయం జరుగుతుందని చెబుతున్నారు. మే 8వ తేదీ లోపు ఈ విషయంలో స్పష్టత ఇచ్చిన తర్వాతే ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్‌కు రావాలని వీహెచ్ గతంలోనే అల్టిమేటం ఇచ్చారు. ఈ లోపు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం, తాను రాసిన లేఖలకు జవాబు లేకపోవడంతో ఆయన ఈరోజు దీక్షను ప్రారంభించారు. కేవలం బీసీల హక్కుల కోసమే ఈ పోరాటమని ఆయన స్పష్టం చేశారు.

## మోదీ పర్యటన నేపథ్యంలో నేడు ట్రాఫిక్ ఆంక్షలు

మొదటి పేజీ తరువాయి:
హైదరాబాద్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో రేపు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి వెల్లడించారు. పరేడ్ మైదానంలో నిర్వహించనున్న సభను ప్రశాంతంగా నిర్వహించడానికి దాదాపు 2,000 మంది పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సభా ప్రాంగణానికి డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులను తీసుకురావడంపై నిషేధం విధించినట్లు చెప్పారు. బహిరంగ సభ దృష్ట్యా రేపు మధ్యాహ్నం గం.1 నుంచి రాత్రి గం.9 వరకు పరేడ్ మైదాన పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. ట్రాఫిక్ ఆంక్షల సమయంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని సూచించారు. రోడ్ల మీద ఎక్కడైనా వాహనాలను పార్కింగ్ చేస్తే వాటిని వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రధాని సభకు వచ్చే వారి కోసం ప్రత్యేకంగా 12 పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేసినట్లు చెప్పారు. వాహనదారులు పార్కింగ్ ప్రదేశాలను సులభంగా గుర్తించేందుకు వీలుగా అక్కడ క్యూఆర్ కోడ్‌లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రద్దీ దృష్ట్యా వాహనదారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.

## నిన్న రాత్రి మూసీలో పడిపోయిన మహిళను కాపాడిన హైడ్రా సిబ్బంది

మొదటి పేజీ తరువాయి:
హైదరాబాద్‌లోని అంబర్‌పేట, గోల్నాక సమీపంలో మూసీలో పడిన ఓ మహిళను హైడ్రా కాపాడింది. మహిళను తమ సిబ్బంది కాపాడినట్లు హైడ్రా 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేసింది. ఈరోజు ఉదయం 10.51 గంటలకు హైడ్రా కంట్రోల్ రూమ్‌కు ఫోన్ వచ్చిందని, పదహారు నిమిషాల్లోనే అంటే, 11:07 గంటలకు హైడ్రా బృందాలు అక్కడకు చేరుకున్నట్లు తెలిపింది. అంబర్‌పేట్ సమీపంలోని గోల్నాక, భాగ్యనగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఇందిర (49) శుక్రవారం రాత్రి మూసీలో పడిపోయింది. ఆ సమీపంలో ఒడ్డుకు చేరే అవకాశంలేని చోట, చెట్లు అడ్డం ఉన్నచోట మూసీలోకి ఆమె జారి పడింది. రాత్రంతా ఆమె మూసీలోనే భయం భయంగా గడిపింది. కేకలు వేసినా ఎవరికీ వినపడలేదు. శనివారం ఉదయం 10 గంటల తర్వాత స్థానికులు గుర్తించారు. బయటకు తీయడానికి అవకాశం లేకపోవడంతో హైడ్రా కంట్రోల్ రూమ్ 90001 13667 నెంబర్‌కు ఫోన్ చేసి స్థానికులు సమాచారం ఇచ్చారు. స్వామి (డీఆర్‌ఎఫ్ రెస్క్యూ ఇన్‌ఛార్జ్) టీమ్ 16 అంబర్‌పేట్‌తో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. హైడ్రా సహాయక చర్యలు జరుగుతుండగానే ఫైర్ సిబ్బంది కూడా అక్కడకు చేరుకున్నారు. పెద్ద నిచ్చెన సహాయంతో డీఆర్‌ఎఫ్ బృందం సభ్యులు కిందకు దిగి మూసీలో ప్రాణభయంతో కొట్టుమిట్టాడుతున్న మహిళను కాపాడారు. అనంతరం ఆమెను కుటుంబ సభ్యులు, స్థానిక పోలీసులకు అప్పగించారు. పొరపాటున జారి పడిపోయినట్టు ఆమె చెప్పారు. తనకు భర్త లేడని, ఇద్దరు పిల్లలతో సమీపంలోనే ఉంటున్నట్లు ఆమె చెప్పారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళను హైడ్రా సిబ్బంది రక్షించిన తీరును స్థానికులు అభినందించారు.

## ఆత్మీయ కలగలుపు ఒకవైపు.. అధికారిక సేవలు మరోవైపునిత్యం ప్రజలపైనే మంత్రి పొంగులేటి శ్రీనన్న చూపు

తేహేల్కా న్యూస్



ఈ రోజు ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి పర్యటన ఆత్మీయ, అధికారిక కార్యక్రమాలతో ప్రజా సంబంధాలే కేంద్రంగా జరిగింది. నియోజకవర్గంలోని పలు శుభకార్యాలు, వివాహాలు, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల కార్యక్రమాలకు హాజరయ్యారు. నూతనవధూవరులను ఆశీర్వదించి కానుకలు అందించారు, గృహప్రవేశాలు చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపి కానుకలు అందజేశారు. తిరుమలాయపాలెంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి స్వయంగా అర్జీలను స్వీకరించి సమస్యల పరిష్కారానికి హామీనిచ్చారు.

# ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణే సరిపోదు

మొదటి పేజీ తరువాయి:
హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని అన్నారు. అండర్‌పాస్, సర్ఫేస్ ఎలివేటెడ్ అనే త్రీ లెవల్ విధానాన్ని తీసుకురావాలని అన్నారు. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టంను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు మల్టీ లెవల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామని అన్నారు. ఔటర్ రింగు రోడ్డు క్యూర్ ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. ఓఆర్ఆర్ బయట, ఆర్ఆర్ఆర్ లోపల ఉన్న ప్యూర్ ఏరియాను తయారీ రంగంగా, ఆర్ఆర్ఆర్ బయట ఉన్న రేర్ ఏరియాను అగ్రికల్చర్ సెక్టారుగా గుర్తించామని తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని అన్నారు.

## భూముల ధరల సవరణ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల పనివేళలపై మంత్రి పొంగులేటి ఆదేశం

మొదటి పేజీ తరువాయి:
తెలంగాణలో భూముల ధరలను సవరించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న భూముల ధరలను క్రమబద్ధీకరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అలాగే పనివేళలు సవరించాలని కూడా నిర్ణయించారు. రిజిస్ట్రేషన్లకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక రద్దీ ఉన్న చంపాపేట, సరూర్ నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, షాద్ నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్, ఫరూఖ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి సాయంత్రం ఆరున్నర గంటల వరకు పని వేళలను 12వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు చెప్పారు. ఈ 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవసరమైతే మరింత సమయాన్ని పెంచుతామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇతర ప్రాంతాల్లో కూడా రిజిస్ట్రేషన్ల రద్దీ పెరిగిన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను గుర్తించి, అవసరానికి అనుగుణంగా అదనపు సమయాన్ని పెంచాలని సూచించారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ జరిగే తహసీల్దార్ కార్యాలయాలను సమన్వయం చేసుకోవాలని మంత్రి అన్నారు.

## తెలంగాణలో పర్యటన.. ప్రధాని మోదీకి కవిత బహిరంగ లేఖ

మొదటి పేజీ తరువాయి:
ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు (మే 10) తెలంగాణలో పర్యటించనున్నారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. మోదీ పర్యటన నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రం, ప్రజల ప్రయోజనాలు, దేశంలో సామాజిక న్యాయ సాధనకు సంబంధించిన నాలుగు కీలక అంశాలను తక్షణమే పరిగణలోకి తీసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రజలకు, భారతదేశంలో విస్తృత సామాజిక న్యాయ సాధనకు అత్యంత కీలకమైన నాలుగు విషయాలను ఒక బాధ్యత కలిగిన పౌరురాలిగా మీ దృష్టికి తీసుకువస్తున్నానని ఆ లేఖలో పేర్కొన్నారు. - పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల నీటి పారుదల పథకానికి జాతీయహోదా కల్పించాలని కోరారు. - 2027 జనాభా లెక్కలలో ప్రత్యేక ఓబీసీ కాలమ్‌ను చేర్చాలని విజ్ఞప్తి చేశారు. - ఓబీసీ ఉప కోటాతో మహిళా రిజర్వేషన్ బిల్లును తిరిగి ప్రవేశపెట్టాలని కోరారు. - తెలంగాణలో వెనుకబడిన తరగతుల బిల్లులకు రాష్ట్రపతి ఆమోద ప్రక్రియను వేగవంతం చేయాలని ఆ లేఖలో కోరారు. జలభద్రత, డేటా ఆధారిత న్యాయం, లింగ సమానత్వం, రాజ్యాంగ రక్షణలు అనే నాలుగు మూలస్తంభాలను పరిష్కరించడం మన దేశ సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేయడంలో ఎంతగానో దోహదపడుతుందని విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు. తాను సూచించిన అభ్యర్థనలపై సానుకూలంగా పరిశీలిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రవాణా శాఖ కీలక నిర్ణయం..

మొదటి పేజీ తరువాయి:
తెలంగాణలోని వాహనదారులకు రాష్ట్ర రవాణా శాఖ భారీ ఊరట కల్పించింది. డ్రైవింగ్ లైసెన్స్‌కు సంబంధించిన 17 రకాల సేవలను పూర్తిగా ఆన్‌లైన్‌లోకి తీసుకొస్తూ 'ఫేస్‌లెస్' విధానాన్ని ప్రారంభించింది. ఇకపై చిన్న చిన్న పనుల కోసం ఆర్టీవో కార్యాలయాల చుట్టూ గంటల తరబడి తిరగాల్సిన అవసరం లేదని, ఆధార్ ధ్రువీకరణ ద్వారా ఇంటి నుంచే ఈ సేవలను పొందవచ్చని రవాణా శాఖ కమిషనర్ డాక్టర్ కె. ఇలంబర్తి తాజాగా ఒక ప్రకటనలో తెలిపారు. పారదర్శకతను పెంచడం, సేవలను వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కొత్త విధానం ద్వారా లెర్నర్ లైసెన్స్‌లో పేరు, చిరునామా, ఫొటో, సంతకం మార్పులు, డూప్లికేట్ లెర్నర్ లైసెన్స్ జారీ వంటివి సులభంగా చేసుకోవచ్చు. అలాగే, అత్యంత కీలకమైన డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్, డూప్లికేట్ లైసెన్స్, లైసెన్స్ రీప్లేస్‌మెంట్, పుట్టిన తేదీ మార్పు, బయోమెట్రిక్ వివరాల సవరణ వంటి సేవలను కూడా ఫేస్‌లెస్ పద్ధతిలో అందిస్తున్నారు. ఈ సేవలను పొందడానికి పౌరులు అధికారిక 'సారథి' వెబ్‌సైట్‌ను ఉపయోగించుకోవచ్చు. వీటితో పాటు ప్రమాదకర వ్యర్థాల రవాణాకు అవసరమైన హజార్డస్ లైసెన్స్ ఎండార్స్‌మెంట్, డూప్లికేట్ పబ్లిక్ సర్వీస్ వెహికల్ (పీఎస్‌వీ) బ్యాడ్జ్ జారీ, లైసెన్స్ నుంచి ఏదైనా వాహన విభాగాన్ని తొలగించడం వంటి సేవలు కూడా ఆన్‌లైన్‌లోనే అందుబాటులో ఉంటాయి. రాష్ట్రంలో డిజిటల్ పాలనను పటిష్ఠం చేయడంలో భాగంగా, మధ్యవర్తుల ప్రమేయాన్ని పూర్తిగా నిర్మూలించి, పౌరులకు పారదర్శకమైన సేవలు అందించడమే ఈ ఫేస్‌లెస్ విధానం యొక్క ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం వెబ్‌సైట్ ద్వారా అందుబాటులో ఉన్న ఈ సేవలను త్వరలోనే 'నెక్స్ట్‌జెన్ ఎం-పరివాహన్' మొబైల్ యాప్‌లోనూ తీసుకురానున్నట్లు కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. దీనివల్ల స్మార్ట్‌ఫోన్ ద్వారా ఎక్కడి నుంచైనా సులభంగా పనులు పూర్తి చేసుకోవచ్చు. కార్యాలయాలపై పని భారాన్ని తగ్గించడంతో పాటు, ప్రజలకు సమయం, శ్రమ ఆదా కావాలనే ఉద్దేశంతో ఈ విప్లవాత్మక మార్పులు చేసినట్లు రవాణా శాఖ పేర్కొంది. వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది.

## విజయ్ కి మళ్లీ మద్దతు ప్రకటించిన ఐయూఎంఎల్...

మొదటి పేజీ తరువాయి:
తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) మద్దతు ప్రకటించడంతో, విజయ్ కూటమి బలం 120కి చేరింది. నిన్న ఉదయం మద్దతు ప్రకటించి, సాయంత్రానికి మాట మార్చి గందరగోళం సృష్టించిన ఐయూఎంఎల్, చివరికి శనివారం నాడు టీవీకే పార్టీకి మద్దతిస్తున్నట్టు గవర్నర్‌కు లేఖ అందించింది. ఐయూఎంఎల్ శాసనసభా పక్ష నేత ఎస్ఎస్‌బీ సయ్యద్ ఫరూక్ బాషా, ఉప నేత ఏఎం షాజహాన్... గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిసి తమ మద్దతు లేఖను అందజేశారు. ఐయూఎంఎల్‌తో పాటు విదుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే), కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీలు కూడా ఇప్పటికే విజయ్‌కు మద్దతు ప్రకటించాయి. మొత్తం 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. తాజా పరిణామాలతో టీవీకే కూటమి బలం 120కి చేరింది. ఇందులో టీవీకేకు 107 మంది, కాంగ్రెస్‌కు 5, సీపీఐ, సీపీఎం, వీసీకే, ఐయూఎంఎల్‌లకు తలా ఇద్దరు చొప్పున ఎమ్మెల్యేలు ఉన్నారు. ఏప్రిల్ 23న జరిగిన ఎన్నికల్లో టీవీకే 108 స్థానాలు గెలుచుకోగా, విజయ్ ఒక స్థానాన్ని వదులుకోవడంతో ఆ పార్టీ బలం 107కి తగ్గింది. కాగా, గవర్నర్ కేరళ పర్యటన రద్దయినట్టు తెలుస్తోంది. తమిళనాడు అసెంబ్లీ కాలపరిమితి రేపటితో ముగియనుంది. ఈ నేపథ్యంలో, తమకు మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలతో విజయ్ నేడు గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరనున్నారు. త్వరలోనే విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని టీవీకే ప్రధాన కార్యదర్శి ఆధవ్ అర్జున మీడియాకు తెలిపారు.

## నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చెరువుల దత్తత

-నీటిపారుదల సీ ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు ఈ ఈ బాణాల రమేష్ రెడ్డి

తేహేల్కా న్యూస్



లతెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల ప్రణాళికలో నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చెరువులను దత్తత తీసుకున్నట్లు నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ ఎస్ఈ. మంగళంపూడి వెంకటేశ్వర్లు అన్నారు. మండలం లోని జల్లేపల్లి గ్రామంలో ఉన్న ముత్యం కుంట చెరువును దత్తతు తీసుకొని సుందరంగా తీర్చిదిద్ది నీటి నిల్వ చేసే అంటూ ప్రణాళికలు రచించామని అని తెలిపారు ప్రతి ఒక్కరు రైతులు తమ చెరువులను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు నీటిని పొదుపుగా వాడుకోవడం చాలా ముఖ్యమని అని తెలిపారు. పూర్వకాలంలో మన పూర్వీకులను పరిపాలించిన సామాంతరాజులు ఎక్కువ శాతం వారి పరిపాలనలో నీటి నిల్వ ఉన్నచోటే రాజ్యాలను స్థాపించారని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చెరువుల మరిమత్తులను చేపడుతూ చెరువులు అభివృద్ధికి పాటుపడుతుందని కేవలం నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో జల్లేపల్లిలోనే ముత్యం కుంట రాజేశ్వరి కుంట ముత్యాలమ్మ కుంట ఊరగుంట చెరువులను దత్తతు తీసుకొని మరమతు పనులను చేపడతామని అని తెలిపారు. ఇప్పటివరకు నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో అధికారులే చెరువులను దత్తత తీసుకోవడం మొదటిసారి అని దీనికి రైతులంతా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈఈ బాణాల రమేష్ రెడ్డి, ఏఈలు రాజేష్ శ్రీనివాస్ రమాదేవి రామకృష్ణ సునీత నాగ ప్రియాంక నరేష్ స్థానిక సర్పంచ్ అన్నేపర్తి రవి, పోట్ల కిరణ్ ఉపసర్పంచ్ రేఖ భద్రకాళి పుల్లూరి మలుసూర్ పోట్ల నాగేశ్వరరావు సిహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పంటల మార్పిడిపై మంత్రికి నివేదిక అందజేసిన రైతు కమిషన్ చైర్మన్, సభ్యులు





-కేంద్ర విత్తనచట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉంది

-యూరియా సరఫరాలలో వేగం పెంచేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని అధికారులకు మంత్రి ఆదేశం

తెహల్కా, హైదరాబాద్

రాష్ట్రంలో పంట మార్పిడి అవశ్యకత పై వ్యవసాయశాఖ కమిషన్ రూపొందించిన నివేదికను మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి రైతు కమిషన్ చైర్మన్ కోదండారెడ్డి. సభ్యులు శనివారం సచివాలయంలో అందచేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం రైతులు ప్రధానంగా వరి, పత్తి పంటలపై ఆధారపడుతున్న నేపథ్యంలో, ఉద్యాన పంటలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనె గింజల పంటల సాగును ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై వ్యవసాయ కమిషన్ సమగ్ర నివేదిక రూపొందించింది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి సుమారు 1.30 కోట్ల ఎకరాల్లో వరి సాగు జరుగుతోందని, వచ్చే మూడు సంవత్సరాల్లో అందులో కనీసం 13 లక్షల ఎకరాలను ఉద్యాన పంటలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, ఆయిల్‌సీడ్స్ సాగుకు మళ్లించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులను ఆదేశించారు. పంట మార్పిడిలో మార్కెట్ లో డిమాండ్ ఉండే పంటలు సూచిస్తే రైతులకు గిట్టుబాటు ధర లభించే అవకాశం వుందన్నారు. అటువంటి పంటలు దేశ ప్రాంత అవసరాలు దృష్టిలో పెట్టుకొని ప్రణాళిక చెయ్యాలని మంత్రి సూచించారు. అదేవిధంగా ఈ సంవత్సరంలో 45 వేల ఎకరాలలో కొత్తగా ఆయిల్ పామ్ సాగును తీసుకురాగా.. వచ్చే సంవత్సరంలో 1 లక్ష ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేసేలా ప్రణాళిక తయారుచేసి, దానిని సాధించాలని అన్నారు. కేంద్రం తయారుచేసిన విత్తనచట్టంలో కూడా మార్పులు చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ చట్టంలో నకిలీ విత్తనాల వలన రైతులు నష్టపోతే, రైతులకు చెల్లించాల్సిన పరిహారం విషయంలో ఎలాంటి స్పష్టత లేదన్నారు. విత్తన నియంత్రణలో కేంద్రంతో పాటు రాష్ట్రాలకు కూడా సముచిత అధికారాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వచ్చే ఖరీఫ్ సీజన్ కి సంబంధించి జూన్ మొదటి వారంలో నాట్లు వేసే అవకాశాలు ఉన్నందున, మే నెలాఖరు వరకు రాష్ట్రంలో తగినంత యూరియా బఫర్ నిల్వలు సిద్ధంగా ఉంచుకోవాలని వ్యవసాయశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రానికి కేటాయించిన యూరియా కేటాయింపులకు అనుగుణంగా కేంద్రం సరఫరా చేసేలా కేంద్ర అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నేరుగా కేంద్ర అధికారులను కలిసి, యూరియా సరఫరాలో జాప్యం జరగకుండా చూసేలా కోరాలని మంత్రి సూచించారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే యూరియాలో తెలంగాణ రాష్ట్రానికి 90 శాతం కేటాయించి, సరఫరా చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని మంత్రి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీడ్ కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, ఉద్యానశాఖ డైరెక్టర్ యాస్మీన్ బాషా, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి ,ఇతర వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# ప్రణాళికబద్ధంగా నగరాన్ని తీర్చిదిద్దుతాం



-సీఎం రేవంత్ రెడ్డి

తెహల్కా, హైదరాబాద్

ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) మొత్తంగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తూ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ నగరాన్ని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగిన గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఆధునీకరణ, నగరీకరణతో సమీప భవిష్యత్తులో ఎదురయ్యే సవాళు ,, వాటిని అధిగమించడానికి ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి సమావేశంలో సవివరంగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తో పాటు ఇతర సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పెరుగుతున్న నగరీకరణ వల్ల సమీప భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి చెబుతూ, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. కీలకమైన ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు, ఉపరితల రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్ల వంటి మూడు విధానాల్లో ట్రాఫిక్‌కు సులభతరమైన రవాణా మార్గాలను కల్పించే విధానాన్ని ఎంచుకున్నాం. ట్రాఫిక్ నియంత్రణ కోసం కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే చేపడితే సరిపోదు. బహుళ విధానాల్లో రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నాం అని వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని క్యూర్ , ప్యూర్ , రేర్ విభాగాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించాం. ప్రధానంగా ఔటర్ రింగ్ రోడ్డు లోపలి కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్ ) ప్రాంతాన్ని సర్వీస్ సెక్టార్‌గా గుర్తించాం. ఓఆర్ఆర్ బయట నుంచి రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న పెరి అర్బన్ రీజియన్ ఎకానమి (ప్యూర్ ) ప్రాంతాన్ని ప్రధానంగా మాన్యుఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించాం. ఆ తర్వాత రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ (రేర్ ) గా వ్యవసాయం, దానిక అనుబంధ రంగాలను అభివృద్ధి చేయాలని ప్రణాళికలను సిద్ధం చేశాం" అని చెప్పారు. "రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం తెలంగాణ రైజింగ్ 2047 మాస్టర్ ప్లాన్‌ను ఇప్పటికే ఆవిష్కరించుకున్నాం. లక్ష్యాలకు అనుగుణంగా కార్యక్రమాలు చేపడుతున్నాం. కాలుష్య కోరల నుంచి హైదరాబాద్‌ను కాపాడటానికి మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు నగర సంస్కృతికి అనుసంధానించబోతున్నాం. నగరంలో కాలుష్య నియంత్రణకు అనేక చర్యలు తీసుకుంటున్నాం. ఇందులో భాగంగానే ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను ప్రవేశపెడుతున్నాం. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం" అని ముఖ్యమంత్రి చెప్పారు. హైదరాబాద్ నగర తాగునీటి సరఫరా, పట్టణాభివృద్ధి, మూసీ పునరుజ్జీవం తదితర అంశాలపై ప్రభుత్వ ప్రణాళికలను సమావేశంలో



ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్టాండింగ్ కమిటీకి వివరించారు. నగర అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం సహకరించేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వం స్టాండింగ్ కమిటీకి విజ్ఞప్తి చేసింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయమని స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్‌తో పాటు ఇతర సభ్యులు అభివర్ణించారు. హైదరాబాద్ నగర జీవన స్థితిగతులను మెరుగుపరిచే మూసీ పునరుజ్జీవ తరహా ప్రాజెక్టు దేశంలోనే మొదటిదని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగర ప్రజలకు ఎంతో కీలకమైన ఈ ప్రాజెక్టును చేపట్టడంపై ఈ సందర్భంగా కమిటీ ముఖ్యమంత్రిని అభినందించింది. దీంతో పాటు రాష్ట్రంలో మహిళాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను కమిటీ ప్రశంసించింది. అంతకుముందు సమావేశం ప్రారంభంలో స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్‌తో పాటు సభ్యులను ముఖ్యమంత్రి సత్కరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ ఆర్థిక శక్తిగా ఎదగడానికి అనుగుణంగా సమగ్ర ప్రణాళికలతో రూపొందించిన తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను స్టాండింగ్ కమిటీ సభ్యులకు అందజేశారు.

# శంకర్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆర్చి ప్రారంభోత్సవం

-ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

ఎల్.బి.నగర్,మే 09,తేహేల్కా న్యూస్ మురళీమోహన్ గౌడ్.

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శంకర్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆర్చిని ప్రారంభించి కాలనీవాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం ముందుకు వచ్చి ఆర్చి నిర్మాణానికి సహకరించిన నక్క శంకర్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఈ కాలనీలో డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణ పనులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. కాలనీలో ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్, సీనియర్ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి, జక్కిడి రఘువీర్ రెడ్డి, నక్క దర్శన్ గౌడ్, చంద్రారెడ్డి, రాంచంద్రరెడ్డి, కాలనీ గౌరవ అధ్యక్షులు సుబ్బారెడ్డి, అధ్యక్షులు రాజ్ కుమార్, జనరల్ సెక్రటరీ జనార్ధన్, నర్సిరెడ్డి, అంజయ్య, రాంరెడ్డి,



సునీల్, సత్యనారాయణ, మల్లయ్య, మల్లేశం, రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం:మిద్దె సుదర్శన్ రెడ్డి



తెహల్కా రంగారెడ్డి జిల్లా మే9 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు పిలుపునిచ్చారు.మహేశ్వరం మండలం నుంచి సుమారు 1500 మందిని సభకు తరలిస్తున్నామని ఆయన తెలిపారు.కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు,రైతు సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ సభ దోహదపడుతుందని పేర్కొన్నారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల అధ్యక్షులు యాదేశ్,జిల్లా బీజేపీ నాయకులు, ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్,కాసాని వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ బుగ్గని శంకర్, పాండు నాయక్, దేవేందర్ నాయక్, బస్సు రఘు, ప్రకాష్, మహేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈజీఎంఎం ఫైనాన్స్ ఆఫీసర్ శైలజా రెడ్డి డిప్యూటీ సీఈఓగా ప్రమోట్

తెహల్కా రంగారెడ్డి జిల్లా మే9 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:



పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయం హైదరాబాద్‌లో ఈజీఎంఎం (EGMM) ఫైనాన్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న శైలజా రెడ్డి డిప్యూటీ సీఈఓగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా సహచర అధికారులు,సిబ్బంది ఆమెకు శు భాకాంక్షలు తెలిపారు. ఆర్థిక పరిపాలనలో సమర్థవంతమైన సేవలు అందించినందుకు గుర్తింపుగా ఈ పదోన్నతి లభించినట్లు అధికారులు పేర్కొన్నారు. కొత్త బాధ్యతల్లో కూడా సమర్థంగా పనిచేసి శాఖ అభివృద్ధికి కృషి చేస్తానని శైలజా రెడ్డి తెలిపారు.

## హనుమంతరావు నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన పీసీసీ మాజీ కార్యదర్శి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్



ఎల్బీనగర్, మే 09,తేహేల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేపట్టిన జనగననలో భాగంగా కులగణన చేస్తామని హామీ ఇచ్చి 60 శాతం జనాభా ఉన్న బిసిల లెక్కలు తెలపడానికి ఆప్షన్ (కాలం) లేకుండ చేసిన కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ ఈరోజు ఉదయం మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు అంబర్ పేట లోని వారి నివాసం వద్ద చేపట్టిన నిరాహార దీక్షకు పిసిసి మాజీ కార్యదర్శి మరియు ఎల్.బి.నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ వెళ్లి వి.హనుమంత రావు కి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా హనుమంతరావు నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన వారిలో పలువురు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు పలువురు నాయకులు ఉన్నారు.

## ట్యాంకు నిర్మాణ పనుల నాణ్యత లో రాజీ పడొద్దు.కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్

యాదాద్రి భువనగిరి తేహెల్క న్యూస్:



22వ వార్డు పరిధిలోని ఇందిరా న గర్లో జరుగుతున్న వాటర్ ట్యాంకు నిర్మాణ పనులను పరిశీలించి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నాణ్యత వి షయంలో రాజీ పడొద్దని, వీలైనం త తొందర్లో పనులు పూర్తీ చేయా లనీ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కచ్చా కాలువను శుభ్రపరిచేందు కు పనులు ప్రారంభించిన ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమ ణి భాస్కర్



యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:

ఆలేరు మున్సిపల్ 10 వార్డులోని కుమ్మరివాడ ఈదమ్మ గుడి దగ్గర లో జెసిబి సహాయంతో కచ్చా కా లువను శుభ్రపరిచేందుకు గాను కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారం భించిన ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడ ఆంజనేయులు స్థానిక 10వ వార్డు కౌన్సిలర్ మల్లె ల సరిత శ్రీకాంత్,కౌన్సిలర్స్ వాన రాసి మరియమ్మ మార్క్‌పస్థం ఆంజనేయులు,జెట్ట నీరజ సిద్దు లు,కోప్షన్ మెంబర్ ఎంఎస్ విజ య్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియ ర్ నాయకులు PACS డైరెక్టర్ సా గర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్య దర్శి వీణ. జైనోద్దీన్, కొన్నె మల్లేష్ బిళ్ళ సుధాకర్,ఎగ్గిడి బాలరాజు , బందేల విష్ణు తదితరులు పాల్గొ న్నారు.

## మోదీ సభను బీసీలు అంతా బహిష్కరించాలి

-చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జి కె.వెంకటేష్



తెహల్కా, హైదరాబాద్

తెలంగాణ పర్యటనకు వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటనను బీసీలు అంతా బహిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జి కె.వెంకటేష్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా మొదలు పెడుతున్న జనగణలో కులగణన బీసీ లను కూడా లెక్కించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు శనివారం అంబర్పేట లోని వారి నివాసం వద్ద చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షకు పాతబస్తీ నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వెంకటేష్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు తరలివెళ్లి హనుమంతరావు కు పార్టీ కండువా కప్పి పూలమాల వేసి తమ సంపూర్ణ మద్దతును సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో సమగ్ర కులగణన చేస్తామన్న మోదీ మాటలు ఏమయ్యని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు ఎందుకు ఆమోదించడం లేదని ప్రశ్నించారు. కేంద్రంలో బీసీ లకు మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని వెంకటేష్ డిమాండ్ చేశారు. కేంద్రంలో కొన్ని కులాలు ఆధిపత్యం చేస్తూ బీసీలను అణచివేస్తున్నాయని పేర్కొన్నారు. బీసీలను ప్రధాని నరేంద్ర మోదీ మోసం చేస్తున్నారని రేపటి లోగా ప్రధాని సమాధానం చెప్పకపోతే బీసీలు అంతా నిరసన కార్యక్రమాలు చేపడతామని వెంకటేష్ హెచ్చరించారు.

## ప్రధానమంత్రి కార్యక్రమాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం



హైదరాబాద్‌తేహెల్క న్యూస్:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించనున్న పలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించింది. వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభోత్సవం, హైదరాబాద్-పనాజీ ఎకానమిక్ కారిడార్‌లోని గుడెబల్లూర్-మహబూబ్‌నగర్ నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన, కాజీపేట-విజయవాడ మల్టీ ట్రాకింగ్ పనులను హైదరాబాద్ హెచ్‌ఐసీసీ వేదికగా ప్రధానమంత్రి ఆదివారం వర్చువల్‌గా చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలంటూ కేంద్ర ప్రభుత్వం తరఫున జాతీయ రహదారుల శాఖ రీజినల్ ఆఫీసర్ కృష్ణప్రసాద్ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమా బ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్ర మంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి







యాదాద్రి భువనగిరి తేహెల్క న్యూస్:

చందుపట్ల గ్రామంలో గౌడ కులస్థు ల ఆరాధ్య దైవ్యం శ్రీ శ్రీ శ్రీ కంఠమ హేశ్వర స్వామి సురమాబ దేవి వి గ్రహ ప్రతిష్ఠాపనకార్యక్రమ మహో త్సవంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని గుడిలో ప్రత్యేక పూజలు చేశారు, గుడి నిర్మాణానికి లక్ష రూపాయ లు ఆర్థిక సహాయం చేశారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ భువ నగిరి మండల పార్టీ అధ్యక్షుడు. తుక్కాపురం సర్పంచ్ జనగాం పాండు,మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్,మాజీ జెడ్పిటిసి సుబ్బురు బీర్ మల్లయ్య,చందుపట్ల PACS బ్యాంకు మాజీ చైర్మన్ బాల్గురి మ ధుసూదన్ రెడ్డి,సర్పంచుల ఫోరం భువనగిరి మండల అధ్యక్షుడు, జక్కా రాఘవేందర్ రెడ్డి,తాజ్పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ చందుపట్ల సర్పంచ్ కంకల లలిత కృష్ణయ్య,బండ సోమారం సర్పం చ్ కటిక జంగయ్య,బిఆర్ఎస్ జి ల్లా,మండల నాయకులు పుట్టా వీరేష్ యాదవ్, సుబ్బురు రమేష్, సిలివేరు మధు,జముల రమేష్,చి న్నం పాండు.బాత్కా అశోక్. సర్వీ సంపత్,కంకల మహేష్, నరసింహ నాయక్.శ్రీనివాస్ నాయక్.గోపి నా యక్ తదితరులు పాల్గొన్నారు.



## బుక్ ఆఫ్ వరల్డ్ ను డా. ఎం.ఏ. రాఘవేంద్ర కు ప్రధానం చేసిన

# పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామీజీ



మంత్రాలయం తెహెల్కా న్యూస్ మే 09: హైదరాబాద్

ఎస్ఆర్ఎస్ పెయిన్ క్లినిక్ వ్యవస్థాపకులు, ఎం.పీ.టి న్యూరో, డ్రై నీడ్లింగ్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎం. ఏ. రాఘవేంద్ర కు అంతర్జాతీయ స్థాయి గౌరవం లభించింది.ప్రఖ్యాత High Range Book of World Records సంస్థ నుండి పెయిన్ మేనేజ్‌మెంట్ మరియు ఫిజియోథెరపీ రంగంలో విశేష సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందుకున్నారు. శనివారం ఈ పురస్కారం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామిజీ అందజేశారు. డా. ఎంఏ రాఘవేంద్ర రోగులకు అందిస్తున్న సేవలలో ముఖ్యంగా శస్త్రచికిత్స లేకుండా చికిత్స అడ్వాన్స్ డ్రై నీడింగ్ ఆస్ట్రేలియన్ చికిత్స ద్వారా సయాటికా నొప్పి, మెడ నొప్పి, వెన్నునొప్పి, మస్కులోస్కెలెటల్ సమస్యలు, న్యూరోలాజికల్ సమస్యలుకు ఆధునిక మరియు ఫలప్రదమైన చికిత్స అందిస్తున్నారు.ఈ లాంటి సామాజిక సేవలను గుర్తించి ఈ పురస్కారం దక్కడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. వైద్యం లో మరింత బాధ్యతను పెంచిందని, రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. SRS పెయిన్ క్లినిక్ సేవలు సయాటికా ట్రీట్‌మెంట్ నెక్ పెయిన్ మేనేజ్‌మెంట్ బ్యాక్ పెయిన్ రిహాబిలిటేషన్ డ్రై నీడ్లింగ్ థెరపీ న్యూరో ఫిజియోథెరపీ స్పోర్ట్స్ ఇంజరీ రిహాబిలిటేషన్ పోష్చర్ కరెక్షన్ థెరపీ ద్వారా గుర్తింపు పొందిన ఎంఏ రాఘవేంద్ర కు శేషవస్త్రం, మొమెంటో, ఫల, పుష్ప మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి సత్కరించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని మరిన్ని ఉన్నత పురష్కరాలు అందుకోవాలని పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు అభినందించారు.




# ఆన్ లైన్ చేసుకున్న ప్రతిఒక్కనిరు ద్యోగి రేపునిర్వహించే ఇంటర్వ్యూ లో పాల్గొనాలి.కుంభం ఫౌండేషన్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి





యాదాద్రి భువనగిరి.తేహెల్క న్యూస్:

కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళా 2వ రోజు సందర్భంగా వన్ మిలియన్ వన్ బిలియన్ సంస్థ సహకారంతో సు మారు27 కంపెనీల రేపు నిర్వహిం చే జాబ్ మేళా లో పాల్గొనడం కో సం ఈరోజు కూడా సుమారు 800 మంది విద్యార్థులు యువకులు నిరుద్యోగులు ఆన్ లైన్ రిజిస్ట్రేష న్ చేసుకున్నరని కుంభం పౌండేష న్ చైర్మన్ కీర్తి రెడ్డి తెలిపారు. 10వ తేదీన నిర్వహించే ఇంటర్వ్యూలో దాదాపుగా 2600 మంది ఆన్ లై న్ లో రిజిస్ట్రేషన్లు చేసుకున్న ప్రతి నిరుద్యోగి రేపు నిర్వహించే ఇంట ర్వ్యూలో పాల్గొనవలసిందిగా కుంభం పౌండేషన్ చైర్మన్ కీర్తి రెడ్డి తెలిపారు.

-ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడు తూ...

దక్షిణతెలంగాణ ప్రాంతంలో ఉమ్మ డి నల్గొండజిల్లా భువనగిరి నియో జకవర్గంలో ఎంతోమంది నిరుపేద కుటుంబాలలో ఉన్నతమైన విద్య అభ్యసించినప్పటి కూడా నిరుద్యో గంతో అవస్థలు పడుతూ ఉద్యోగ అవకాశాలు దొరకకపోవడం వల్ల మంచి విద్యార్హతలు నైపుణ్యం కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగి ఉన్న వాళ్లకు సరైన రీతిలో ప్రోత్సాహం దొరకడం లేదని ఆలోచనతో మా కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వన్ మిలియన్ వన్ మిలియన్ సంస్థ సహకారంతో ఈ జాబ్ మే ళా అన్ని రకాల మౌలిక వసతుల తో 150 మంది స్వచ్ఛంద వాలం టీర్లతో విద్యార్థులకు యువకులకు నిరుద్యోగులకు మంచినీటి వసతి భోజన వసతి అన్ని కల్పిస్తూ ము ఖ్యంగా రేపు ఇంటర్వ్యూలలో పా ల్గొనే విద్యార్థులకు యువకులకు నిరుద్యోగులకు,వారి తల్లిదండ్రుల కు భువనగిరి బస్టాండ్ నుండి ఉదయం 7 గంటల నుండి ప్రత్యేక బస్సులనుఏర్పాటు చేపించి న్యూ డైమెన్షన్ స్కూల్ వరకు రవాణా సౌకర్యం కూడా ఉచితంగా కల్పిం చడం జరుగుతుంది దేశ వ్యాప్తం గా పలుముఖ్య కంపెనీ.

# విలేజ్ సెక్రటరీల బదిలీలకు గ్రీన్ సిగ్నల్...!

**-రాష్ట్రవ్యాప్తంగా 1,213 పోస్టులు ఖాళీ**
**-15వ తేదీలోగా ఆప్షన్లు ఇవ్వాలని ఆదేశం**
**-నల్లగొండ జిల్లాలో అత్యధిక పోస్టులు**

తేహెల్కా న్యూస్:

రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శుల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ట్రాన్స్ఫర్లకు సంబంధించి 15వ తేదీలోగా ఆప్షన్ ఫారాలు అందజేయాలని జిల్లా అధికారులను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశించింది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం..ప్రస్తుత స్థానంలో మూడేండ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారు బదిలీలకు దరఖాస్తు చేసుకోవచ్చు.కంపల్సరీ ట్రాన్స్ఫర్ పరిధిలోకి వచ్చేవారు, భార్యాభర్తలు ఒకేచోట పనిచేసేందుకు బదిలీ కోరుకునేవారు,వ్యక్తిగత అభ్యర్థన మేరకు బదిలీ కావాలనుకునేవారు తమ ఆప్షన్లను తెలియజేయవచ్చు. కాగా,అర్హులైన పంచాయతీ కార్యదర్శుల నుంచి నిర్దేశిత ఫార్మాట్లో దరఖాస్తు లు స్వీకరించి,ధ్రువీకరించాక 15వ తేదీ సాయంత్రంలోపు కమిషనర్ కార్యాలయానికి పంపాలని సూచించింది.

**అత్యధికంగా నల్గొండ జిల్లాలో 85 పోస్టులు ఖాళీ**

రాష్ట్ర వ్యాప్తంగా 12,760 గ్రామ పంచాయతీలు ఉండగా..2026 మే ఒకటి నాటికి 1,213 కార్య దర్శి పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 85 పోస్టులు ఉండగా.. కుమ్రంభీం జిల్లాలో 78, కామారెడ్డిలో 68,జనగామ 64 ఖాళీలు ఉన్నాయి.అత్యల్పంగా సంగారెడ్డిలో 12,హన్మకొండ, వరంగల్,మంచిర్యాల జిల్లాలో 14 చొప్పున ఖాళీగా ఉన్నాయి. ఇదిలా ఉండగా..మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అసలు గ్రామ పంచాయతీలే లేకపోయినా...ఇక్కడ 18 ఖాళీలు చూపడం చర్చనీయాంశంగా మారింది. అలాగే జోన్లవారీగా ఖాళీల వివరాలను సైతం ప్రకటించింది. కాళేశ్వరం జోన్ లో 208,బాసర జోన్ లో 126,రాజన్న సిరిసిల్ల జోన్ లో 216,భద్రాద్రి జోన్ లో 164,యాదాద్రి జోన్ లో అత్యధికంగా 258 ఖాళీలు ఉన్నాయి.చార్మినార్ జోన్ లో అత్యల్పంగా 81 ఖాళీలు, జోగులాంబ జోన్ లో 160 ఖాళీలు ఉన్నాయి.

బంగారం ధరలు
manepally Jewellers Pvt. Ltd. trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,52,974 | 10gms |
| 22 kt | ₹ | 1,40,226 | 10gms |
| SILVER | ₹ | 2,75,000 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888

# హైదరాబాద్‌లో మాయమైన నీడలు జీరో షాడో డే

**-అపురూపమైన ఖగోళ దృశ్యాన్ని వీక్షించిన హైదరాబాద్ నగరవాసులు**
**-మధ్యాహ్నం సరిగ్గా 12:12 గంటలకుసూర్యుడునడినెత్తి పైకిరావడంతోమాయమైన వస్తువుల నీడలు**
**-ఈఅద్భుతాన్నిచూసేందుకు బిర్లాప్లానిటోరియం ప్రత్యేక ఏర్పాట్లు**
**-భూమితనఅక్షంపైవంగి ఉండటంవల్ల ఏటారెండు సార్లు ఈ వింత**

తేహెల్కా న్యూస్:





హైదరాబాద్ నగరవాసులు ఈరోజుఒక అపురూపమైన ఖగోళదృశ్యాన్ని వీక్షించారు మధ్యాహ్నం సరిగ్గా 12:12 గంటలకు సూర్యుడు నడి నెత్తిపైకి రావడంతో, వస్తువుల నీడలు మాయమయ్యే జీరో షాడో డే (శూన్య నీడ దినోత్సవం) సంభవిం . సూర్యకిరణాలు నిలువుగా పడటం వల్ల నిమిషం పాటు నీడలు కనిపించకుండా పోయాయి భూమి తన అక్షంపై వంగి ఉండటం వల్ల ఏటా రెండు సార్లు ఈ భూమి తన అక్షం పై వంగి ఉండటం వల్ల ఏటా రెండుసార్లు ఈ వింత జరుగుతుంది. ఈ అద్భుతాన్ని చూసేందుకు బిర్లా ప్లానిటోరియం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. నేడు ఈ వింతను మిస్ అయిన వారు మళ్లీ ఆగస్టు ఈరోజు హైదరాబాద్ వాసులు ఒక అద్భుతమైన ఖగోళ వింతను చూశారు. దీనిని జీరో షాడో డే లేదా శూన్య నీడ దినోత్సవం అని పిలుస్తారు. సంవత్సరంలో రెండు సార్లు సూర్యుడు సరిగ్గా మన నెత్తి మీదికి వస్తాడు. ఆ సమయంలో సూర్యకిరణాలు నిలువుగా పడటం వల్ల, భూమిపై నిటారుగా ఉన్న ఏ వస్తువు నీడ కూడా పక్కకు పడకుండా సరిగ్గా ఆ వస్తువు కిందనే ఉండిపోతుంది. దీనివల్ల వస్తువుల నీడలు మాయమైనట్లు కనిపిస్తాయి

# రంగారెడ్డి జిల్లాలో అవకాడో సాగు ఏడాదికి రూ.13 లక్షలు సంపాదిస్తున్న ఎంబీఏ గ్రాడ్యుయేట్!

**-సివిల్ ఇంజినీరింగ్ పట్టభద్రుడు లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఎంబీఏ**
**-లండన్ లోని హీత్రూ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ డిపార్ట్‌మెంట్‌లో కొన్నాళ్ల పాటు ఉద్యోగం**
**-అది నచ్చక హైదరాబాద్ కు వచ్చి ఓ ఏడాది పాటు జాబ్**
**-సొంతూరి కి వెళ్లి అవకాడో సాగుచేస్తూన్నతెలంగాణ యువకుడు జైపాల్ నాయక్**
**-2020లో మొక్కలు నాటగా 2023లో పండ్లు ప్రతి చెట్టు కూడా 5 నుంచి 10 కిలోల దిగుబడి**
**-తనకున్న కస్టమర్లకు కోతకు 15 రోజులముందే వాట్సాప్ గ్రూపు వేదికగా అమ్మకాలు**

తేహెల్కా న్యూస్:





ఆయన సివిల్ ఇంజినీరింగ్ పట్టభద్రుడు అంతేకాదు లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఎంబీఏ కూడా చేశాడు. లండన్ లోనే కొన్నాళ్లు ఉద్యోగం చేశాడు. అది నచ్చక హైదరాబాద్ కు వచ్చి ఓ ఏడాది పాటు జాబ్ చేశాడు. అది కూడా నచ్చక సొంతూరి కి వెళ్లి అవకాడో సాగుచేస్తూఏడాదికిరూ.13 లక్షలు సంపాదిస్తున్నా తెలంగాణ యువకుడు జైపాల్ నాయక్ జైపాల్ నాయక్ 2008లో సివిల్ ఇంజినీరింగ్ పట్టా పుచ్చుకున్నాడు. ఆ తర్వాత లండన్ వెళ్లి ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఎంబీఏ చదివాడు. లండన్ లోని హీత్రూ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ డిపార్ట్‌మెంట్‌లో కొన్నాళ్ల పాటు ఉద్యోగం చేశాడు. కానీ ఆ ఉద్యోగం అతనికి సంతృప్తినివ్వలేదు. 2012 నాటికి ఆయన సొంతూరికి తిరిగొచ్చి హైదరాబాద్ నగరంలోని ఓ ప్రముఖ రిటైల్ కంపెనీలో చేరాడు. ఇక ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉద్యోగం. ఈ జాబ్ కూడా జైపాల్‌కు సంతృప్తినివ్వలేదు. హైదరాబాద్‌కు 45 కిలోమీటర్ల దూరంలో ఉన్న తన ఊరు దెబ్బడగూడ (మహేశ్వరంనియోజక వర్గం) నిత్యం గుర్తుకు వచ్చేది ఆయనకు. ఏడాది తర్వాత ఉద్యోగాన్ని వదిలేశాడు. వారిది వ్యవసాయ కుటుంబం కావడంతో ఆ పనుల్లో నిమగ్నం కావాలని జైపాల్ నాయక్ నిర్ణయించుకున్నాడు.

**అవకాడో సాగుపై దృష్టి**

తన గ్రామం దెబ్బడగూడ లో అందరి రైతుల మాదిరిగానే జైపాల్ నాయక్ కుటుంబం కూడా రసాయనాలను ఉపయోగించి మొక్కజొన్న జొన్న, కందులతో పాటు కూరగాయలను పండించే వారు. దిగుబడి తక్కువగా ఉండేది. ఆదాయం కూడా అంతంత మాత్రంగానే ఉండేది. ఈ క్రమంలో పండ్ల సాగు వైపు జైపాల్ దృష్టి సారించాడు. కానీ రకరకాల ఆలోచనలు అతని మెదడులో మెదిలేవి. మామిడి రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారు. నారింజ సాగు వల్ల పెద్దగా లాభాల్లేవు జామ సాగులో కూడా రైతులు నష్టాలు చవిచూస్తున్నారు. మరి కొత్తగా ఏ పండ్ల సాగు చేపట్టాలని కొద్ది రోజులు జైపాల్ మదనపడ్డాడు. ఈ క్రమంలోనే స్థానికంగా తక్కువగా పండించే పండ్లను సాగు చేయాలనే ఆలోచన తట్టింది. దిగుబడితో పాటు లాభాలు కూడా భారీగా పొందే అవకాశం ఉందని గ్రహించాడు జైపాల్. దాంతో అవకాడో సాగు చేయాలని నిర్ణయించుకున్నాడు. 22013లో ఇజ్రాయెల్ నుంచి హాస్ అవకాడో రకానికి చెందిన 200 మొక్కలను దిగుమతి చేసుకున్నాడు. ఒక్కో మొక్క ధర రూ. 1200. అయితే ఈ మొక్కల పెరుగుదలకు 30 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రత ఉండాలి. కానీ తెలంగాణలో అంతకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. దీంతో ఆ రకం మొక్కలు సరిగా పెరగలేదు. దాంతో నష్టం చవిచూశాడు జైపాల్. ఇక అవకాడో సాగు వద్దనుకున్నాడు. దీంతో తను చదువుకున్న సివిల్ ఇంజినీరింగ్‌లోనే సెటిల్ కావాలనుకున్నాడు. కాంట్రాక్ట్ పనుల్లో నిమగ్నమయ్యాడు. కానీ కొవిడ్ దెబ్బకు ఆ రంగం కూడా కుదేలైంది.

**మళ్లీ అవకాడో సాగే ఎంపిక**

కొవిడ్ తర్వాత ప్రజల్లో ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరిగింది. దీంతో మళ్లీ అవకాడో సాగుపైనే దృష్టి సారించాడు. అయితే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకున్న జైపాల్ స్థానికంగా నమోదయ్యే ఉష్ణోగ్రతలను తట్టుకునే అవకాడో రకాలను ఎంచుకోవాలనుకున్నాడు. మొత్తానికి 2020లో వెస్టిండినా రకానికి చెందిన 430 అవకాడో మొక్కలను నాటారు. ఈ మొక్కలు 45 నుంచి 46డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలనుతట్టుకోగలవు ఒక్కోమొక్క ధర రూ. 370.

**2020లో మొక్కలు నాటగా 2023లో పండ్లు ప్రతి చెట్టు కూడా 5 నుంచి 10 కిలోల దిగుబడి**

2020లో మొక్కలు నాటగా, 2023లో పండ్లు పండాయి. ప్రతి చెట్టు కూడా 5 నుంచి 10 కిలోల దిగుబడి ఇచ్చింది. తెలిసిన స్నేహితుడి ద్వారా ఆ పండ్లను కువైట్‌కు ఎగుమతి చేశాడు జైపాల్. అయితే ఓ ప్రమాదం కారణంగా ఆ తర్వాత వాటిని ఎగుమతి చేయలేకపోయాడు. దీంతో దేశంలోనే కిలో అవకాడోను రూ. 250కు విక్రయించడం మొదలుపెట్టాడు. డిమాండ్ కూడా భారీగానే ఉంది. ఆరో ఏటలోకి ప్రవేశించిన ఆ చెట్లు ఒక్కో చెట్టు నుంచి సుమారు 20 కిలోల వరకు దిగుబడి ఉంది. 1.2 ఎకరాల్లోని 250 చెట్లతో ఏడాదికి సుమారు రూ. 8 లక్షలు సంపాదిస్తున్నాడు జైపాల్. కేవలం సేంద్రీయ పద్ధతుల్లోనే సాగు చేస్తుండడంతో ఈ అవకాడో పండ్లకు మార్కెట్‌లో కూడా భారీగానే డిమాండ్ ఉంది. దిగుబడి కూడా ఎక్కువే. తనకున్న కస్టమర్లకు కోతకు 15 రోజులముందే వాట్సాప్ గ్రూపు వేదికగా అమ్మకాలు

జైపాల్ తన పొలంలో పండించిన అవకాడోను ఏ మార్కెట్‌కు తరలించడు వ్యాపారులకు విక్రయించా డు తనకున్న కస్టమర్లకు కోతకు 15 రోజుల ముందే వాట్సాప్ గ్రూపులో సమాచారం అందిస్తాడు. దీంతో వినియోగదారులు నేరుగా తోట వద్దకే వచ్చి అవకాడోను కొనుగోలు చేస్తుంటారు. అవకాడో పండ్ల విక్రయంతో పాటు నర్సరీ వ్యాపారం రూ. 5 లక్షల వరకు అదనపు ఆదాయం అవకాడో పండ్ల విక్రయంతో పాటు నర్సరీ ద్వారా కూడా ఆదాయాన్ని పొందుతున్నాడు జైపాల్. ఒక్కో అవకాడో మొక్కను రూ. 300 నుంచి రూ. 400 వరకు విక్రయిస్తున్నాడు. ప్రతి ఏడాది 5 వేల నుంచి 10 వేల వరకు మొక్కలను అమ్ముతున్నాడు. దీంతో అదనంగా రూ. 5 లక్షల వరకు ఆదాయం సమకూరుతుంది. మొత్తంగా అవకాడో పండ్ల ద్వారా రూ. 8 లక్షలు, మొక్కల అమ్మకాల ద్వారా రూ. 5 లక్షలు సంపాదిస్తూ ఏడాదికి రూ. 13 లక్షలు తన ఖాతాలో వేసుకుంటున్నాడు జైపాల్ నాయక్.

## వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**-తూకం వేసిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి**
**-అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి**
**-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

తేహెల్కా న్యూస్:



ధర్మపురి మండలం పెద్ద నక్కల పేట, దోనూరు, తిమ్మాపూర్, వెల్గటూర్ మండలం శాఖాపూర్ గ్రామంలోని వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను శనివారం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. రాష్ట్రంలో మరియు జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు, టార్ఫలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్ఫాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని పాడీని ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున ఉరుములు మెరుపులతో కూడుకున్న వర్షాలు కురిస్తే రైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని అన్నారు. పరిశీలనలో మండల తహసిల్దార్లు , సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ బాధితులకు అర్బన్ ఎమ్మెల్యే పరామర్శ

తేహెల్కా న్యూస్:



షార్ట్ సర్క్యూట్ కారణంగా సర్వం కోల్పోయిన బీజేపీ నాయకురాలు మీరా వైచల్ కుటుంబానికి అండగా ఉంటానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని అర్సపల్లి లో గల జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించి, కుటుంబానికి ధైర్యాన్ని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మీరా వైచల్ పిల్లల విద్యాభ్యాసానికి తన వంతు సహాయం ఉంటుందన్నారు. షార్ట్ సర్క్యూట్ తో సర్వం కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయం కూడా వీలైనంత తొందరగా అందేలా చూడాలని ఆర్డీఓ రాజేంద్రప్రసాద్ను ఆదేశించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ధన్ పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నెలవారి నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్ మఠం పవన్, బీజేపీ నాయకులు గడ్డం రాజు, పవన్ ముందడ, బంటు ప్రవీణ్, మేధరి శేఖర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.


## మహారాణా ప్రతాప్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా అర్బన్ ఎమ్మెల్యే

తేహెల్కా న్యూస్:

నగరంలో మహారాణా ప్రతాప్ సింగ్ విగ్రహ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. మహారాణా ప్రతాప్ జయంతిని పురస్కరించుకొని నగరంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చరిత్రలో అత్యంత ధైర్యవంతుడైన రాజుల్లో మహారాణా ప్రతాప్ ఒకరన్నారు. స్వామిమాణం దేశభక్తి ధైర్య సాహసాలకు ఆయన ప్రత్యేకగా నిలిచారని కొనియాడారు. మొగల్ చక్రవర్తి అక్బర్ ఆధిపత్యానికి ఎదురుగా నిలిచి స్వాతంత్రం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. ప్రధానంగా హల్దీ గాటి యుద్ధం ఆయన వీరత్వానికి గుర్తుగా నిలిచిందన్నారు. ఆయన రాజ్యం కోల్పోయిన ఆత్మగౌరవాన్ని కోల్పోలేదన్నారు శత్రువులకు తలవంచకుండా అడవుల్లో కష్టాలు పడుతూ జీవించాలని గుర్తు చేశారు. నేటి యువత మహారాణా ప్రతాప్ సింగ్ జీవిత నాదశంగా తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో బొందిల రజక సంఘం అధ్యక్షుడు బొందిల బలరాం సింగ్, కార్యదర్శి నరేష్ సింగ్ కోశాధికారి మహేందర్ సింగ్, ఉపాధ్యక్షుడు తులసిరాం, విజయ్ సింగ్, రమేష్ సింగ్, లఖన్ సింగ్, బీజేపీ కార్పొరేటర్ మఠం పవన్, బంటు ప్రీతి ప్రవీణ్, నాయకులు పవన్ ముందడ, గోసేవ ప్రతినిధి ధాత్రిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠాపన లో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే





తేహెల్క న్యూస్ మే 09

గ్రామస్థులంతా కలిసి ఐక్యంగా ఉండి ఆలయ నిర్మాణం జరుపుకోవడం అభినందనీయమైన విషయమని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఆశీస్సులు ప్రజల పై ఉండాలని ఆకాక్షించారు. ధర్పల్లి మండలం సీతాయిపేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పద్మావతి గోదాసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహం ప్రతిష్ఠాపన మహోత్సవంలో శనివారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు సాదరంగా స్వాగతం పలికారు. విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు జరిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ.. గ్రామస్తులంతా ఐక్యంగా ఉంటూ.. ఆలయ నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజల పై ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి గ్రామాభివృద్ధికి తనవంతుగా సహాయసహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు.

## రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ

-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



తేహెల్క న్యూస్ మే 09

రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ గోపాల్‌పేట మండలంలోని నర్సింగాయిపల్లి గ్రామంలో ఉన్న మెప్మా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి, రికార్డులు మరియు ధాన్యం నమోదు రిజిస్టర్లను తనిఖీ చేశారు. రైతులకు కేంద్రంలో కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అలాగే ధాన్యం తూకం, తరలింపు, చెల్లింపుల ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని ఇన్‌చార్జీలకు ఆదేశాలు జారీ చేశారు. ధాన్యంలో తాలు, గడ్డి లేకుండా క్లీన్ చేసుకునే విధంగా రైతులకు తెలియజేయాలని సూచించారు. ప్యాడి క్లీనర్లను వినియోగించి ధాన్యాన్ని తాలు లేకుండా క్లీన్ చేయాలని రైతులకు తెలియజేశారు. అకాల వర్షాలు సంభవిస్తే రైతులకు ఇబ్బంది కలగకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు దాన్యం తెచ్చిన వారికి తెచ్చినట్లుగా తూకం చేసి కేటాయించిన మిల్లుకు తరలించాలని సూచించారు. రైతులకు మెరుగైన సేవలు అందేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# తమిళనాడు రాజకీయాల్లో ట్విస్టుల మీద ట్విస్టులు





-తమిళనాడు రాజకీయాల్లో మరో ట్విస్ట్ టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతివ్వని గవర్నర్

-క్యాంప్ రాజకీయాలు మొదలు. హైదరాబాద్ కు చేరుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే లు

-ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 118 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం.

-కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఐదుగురు విజయ్ కు సంపూర్ణ మద్దతు

-ఆ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు పక్కచూపులు చూడకుండా జాగ్రత్త

-సీపీఐ, సీపీఐ పార్టీలకు చెందిన నలుగురు ఎమ్మెల్యే లు టీవీకే కి బయట నుంచి మద్దతు

తేహెల్క న్యూస్ మే 09

తమిళనాడు రాజకీయాల్లో ట్విస్టుల మీద ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. అత్యధిక స్థానాలు గెలుచుకొని అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించిన టీవీకే విజయ్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విషయంపై ఇంకా సందిగ్దత కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ విజయ్ తమిళనాడు గవర్నర్ విశ్వనాథ్ అర్లేకర్‌ను మూడు సార్లు కలిశారు. అయితే, పూర్తిస్థాయి మెజార్టీ లేదని, ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి ఇవ్వలేనని గవర్నర్ తేల్చి చెప్పడంతో అసలు టీవీకే ప్రభుత్వం ఏర్పాటు అవుతుందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**టీవీకే విజయ్ పార్టీ 108 స్థానాల్లోవిజయం ఆ పార్టీకి 107 ఎమ్మెల్యేల మద్దతు**

టీవీకే విజయ్ పార్టీ 108 స్థానాల్లో విజయం సాధించింది. అయితే, విజయ్ రెండు స్థానాల్లో పోటీ చేయడంతో ప్రస్తుతం ఆ పార్టీకి 107 ఎమ్మెల్యేల మద్దతు ఉంది. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఐదుగురు విజయ్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దీనికితోడు సీపీఐ, సీపీఐ పార్టీలకు చెందిన నలుగురు ఎమ్మెల్యే లు టీవీకే ప్రభుత్వానికి బయట నుంచి మద్దతు ఇచ్చేందుకు ముందుకొచ్చారు. దీంతో విజయ్‌కు 116 మంది ఎమ్మెల్యేల మద్దతు లభించినట్లయింది. అయితే, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 118 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి ఇవ్వలేదని తెలుస్తోంది. ఇదే సమయంలో డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయన్న ప్రచారం జరుగుతున్న వేళ క్యాంపు రాజకీయాలకు తెరలేచింది.

**టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం**

టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం ఆ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు పక్కచూపులు చూడకుండా జాగ్రత్త పడుతోంది. దీంతో ఐదుగురు ఎమ్మెల్యేలను హైదరాబాద్‌లోని క్యాంపుకు తరలించారు. శనివారం ఉదయం ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హైదరాబాద్ చేరుకున్నారు. వారికి తాజ్ కృష్ణ హోటల్ లో బస ఏర్పాటు చేశారు. తమిళనాడులో రాజకీయ అనిశ్చితి తొలగిపోయేంత వరకు ఆ ఐదుగురు తాజ్ కృష్ణ హోటల్ లోనే ఉండేలా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

## రైతు గోస పట్టదా? అధికారుల తీరుపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

-"మిల్లర్లు చెప్పిందే ప్రభుత్వ పాలసీనా?"

-- అధికారులపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే వేముల

తేహెల్క న్యూస్ మే 09

బాల్కొండ నియోజకవర్గంలోని కిసాన్ నగర్ మార్కెట్ యార్డ్ వద్ద ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరుగుతుంది. రైస్ మిల్లర్ల దోపిడీపై మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఆయన మార్కెట్ యార్డ్‌ను సందర్శించి, క్షేత్రస్థాయిలో రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుంచే జిల్లా అడిషనల్ కలెక్టర్, సివిల్ సప్లైస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి, రైతుల పక్షాన నిలదీశారు. ఒక ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో ఉండి అరగంట నుంచి ఫోన్ చేస్తుంటే కలెక్టర్ అందుబాటులోకి రాకపోవడం ఏంటి?" అని అధికారులను ప్రశ్నించారు. రైతులు ఇక్కడ ఎండలో కష్టపడుతుంటే అధికారుల నిర్లక్ష్యం తగదని మండిపడ్డారు. కిసాన్ నగర్ మార్కెట్ యార్డ్ నుండి వెళ్తున్న ధాన్యానికి ముకుంద రైస్ మిల్లు యాజమాన్యం అడ్డగోలు నిబంధనలు పెడుతోందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. 41.5 కిలోలకు బదులు 44.5 కిలోలు (దాదాపు క్వింటాలుకు 10



కిలోల అదనపు తరుగు) ఇస్తేనే దించుకుంటామని లారీలను లేకుంటే దింపమని రైస్ మిల్లర్లు అనడం ఏంటి అని అధికారులను నిలదీశారు. "నిబంధనలు పాటించని రైస్ మిల్లును సీజ్ చేయండి.. అప్పుడు అందరూ లైన్లోకి వస్తారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు రెండు మిల్లులను సీజ్ చేసి దారికి తెచ్చాను" అని అధికారులకు సూచించారు. రైతులు నాణ్యమైన ధాన్యం తెచ్చినా, అదనపు తరుగు అడగడం మిల్లర్ల అహంకారానికి నిదర్శనమని అన్నారు.

**ప్రభుత్వానిదా? మిల్లర్లదా? రాజ్యాంగం**

పాలసీ ప్రభుత్వం తయారు చేస్తుందా? లేక రైస్ మిల్లర్లు తయారు చేస్తారా? ప్రభుత్వ యంత్రాంగం ఇంత చేతగానిదిగా ఎందుకు తయారైంది?" అని ఘాటుగా ప్రశ్నించారు. తహసీల్దార్లు, ఇన్-ఛార్జ్ అధికారులు మిల్లర్లకు, రైతులకు మధ్య నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల



రికార్డింగ్ సాక్ష్యం: ముకుంద రైస్ మిల్లర్ 44.5 కిలోలు అడుగుతున్న మాట వాస్తవమేనని, తన దగ్గర వీడియో రికార్డింగ్ సాక్ష్యం కూడా ఉందని అధికారులకు స్పష్టం చేశారు. తరుగు లేకుండా ధాన్యంతో అన్-లోడింగ్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, లారీల సంఖ్యను పెంచి రవాణాను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. బోధన్, బాన్సువాడ ప్రాంతాల నుండి ట్రాన్స్పోర్ట్ వెహికిల్ డైవర్ట్ చేయాలన్నారు. శనివారం సాయంత్రం లోపు సమస్య పరిష్కారం కాకపోతే, స్వయంగా ఆందోళన నిర్వహిస్తాననీ పేర్కొన్నారు. రైతుల కోసం రోడ్డు మీదకు వస్తాను" అని అధికారులకు అల్టిమేటం జారీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతు నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పురాణ ఇతిహాసాలను గుర్తు చేసిన "అమ్మకు పాద పూజ"

– వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కొండ్ర బాలమణి కుటుంబ సభ్యులు

తేహెల్క న్యూస్ మే 09

కడ్తాల్ మండలంలోని హనుమదాసుపల్లి గ్రామంలో శనివారం జరిగిన ఓ ఆధ్యాత్మిక కార్యక్రమం పురాణ ఇతిహాసాలను గుర్తు చేసింది. శ్రీ రామేశ్వర వీరాంజనేయ జ్ఞాన సరస్వతి మాత దేవాలయంలో నిర్వహించిన "అమ్మకు పాద పూజ" కార్యక్రమం చూసిన ప్రతి ఒక్కరూ త్రేతాయుగంలో శ్రీరాముడు తల్లిదండ్రుల మాట కోసం రాజ్యాన్ని వదిలి అడవులకు వెళ్లిన సంఘటనను, మహాభారతంలో పాండవులు కుంతీదేవిని గౌరవించిన విధానాన్ని గుర్తు చేసుకున్నారు. గ్రామానికి చెందిన కొండ్ర బలామణి సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించగా, అనంతరం ఆమె కుటుంబ సభ్యులు కలిసి శాస్త్రోక్తంగా పాద పూజ చేయడం విశేషంగా నిలిచింది. కొడుకు, కోడలు, కూతుళ్లు, అల్లుళ్లు, మనవళ్లు, మనవరాళ్లు కలిసి తల్లికి పాదాభివందనం



చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తి భావంతో నిండిపోయింది. వేద పండితులు మొల్లూరి వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "మాతృదేవోభవ" అనే వేద వాక్యాన్ని ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని సూచించారు. పురాణాల్లో శ్రవణ కుమారుడు తల్లిదండ్రులను భుజాలపై మోసుకుంటూ తీర్థయాత్రలు చేసినట్లు, నేటి తరంలో కూడా పిల్లలు తల్లిదండ్రుల పట్ల ప్రేమాభిమానాలు



చూపాలని అన్నారు. ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న వృద్ధాశ్రమాల పరిస్థితుల్లో, హనుమదాసుపల్లిలో జరిగిన ఈ కార్యక్రమం కుటుంబ బంధాలకు అద్దం పట్టిందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. హనుమదాసుపల్లిలోఇలాంటి పాద పూజ కార్యక్రమాలు ఎవరైనా నిర్వహించుకోవచ్చునని శ్రీ రామేశ్వర వీరాంజనేయ జ్ఞాన సరస్వతి మాత దేవాలయం కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసుల ఆరోగ్యం పట్ల సిపి ప్రత్యేక చొరవ

-ఉష్ణతపాన్ని తగ్గించేందుకు సరికొత్త ఉపాయం

తేహెల్క న్యూస్ మే 09



నిజామాబాద్ లో ఎండలు మండిపోతున్నాయి. అత్యధిక ఉష్ణోగ్రతలో సైతం విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులకు వడ దెబ్బ తగలకుండా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ప్రతినిత్యం కులాల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులు మండుతున్న ఎండలకు సతమతం అవుతున్నారు. నిజామాబాద్ జిల్లా నిప్పుల కొలిమిల మారింది. ఎండలో విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులు వడ దెబ్బ ఇతర అనారోగ్యాల భారిన పడకుండా పోలీస్ కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నిజామాబాద్ నగరం లో అత్యధిక రద్దీ కలిగిన ప్రాంతాలలో ఉష్ణతాపం తగ్గించే విధంగా నీటి తుంపర్లు పడే విధంగా ప్రత్యేక సీజన్ లో తయారు చేయించి నాలుగు ప్రధాన కేంద్రాలలో ఏర్పాటు చేశారు. వీటి వల్ల బయట ఉష్ణపథానికి ఇందులో ఉండీ విధులు నిర్వహిస్తే సగం ఉష్ణతాపం తగ్గే విధంగా ఉంటుందని చెబుతున్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం. పై పోలీస్ సిబ్బంది అభినందనలు తెలుపుతున్నారు. స్ప్రింకర్ విధానం ఎంతో బాగుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# బిజినెస్


## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు..

## నెలకు రూ.30 వేల కోట్ల నష్టం..



పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వరంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు భారీ నష్టాలను చవిచూస్తున్నాయి. పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ సిలిండర్ ధరలను స్థిరంగా ఉంచేందుకు నెలకు సుమారు రూ.30,000 కోట్ల మేర నష్టాన్ని భరిస్తున్నాయి. ఈ విషయాన్ని తాజాగా విడుదలైన నివేదికలు వెల్లడించాయిహోర్ముజ్ జలసంధిని మూసివేయడం వల్ల ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పెరగాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 100 డాలర్లు కూడా దాటేసింది. అయినప్పటికీ దేశీయంగా మాత్రం పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలు పెరగకుండా ప్రభుత్వం నియంత్రిస్తోంది. అంతర్జాతీయంగా ధరలు పెరిగినా వినియోగదారులపై వెంటనే భారం పడకుండా ప్రభుత్వ ఆయిల్ సంస్థలే అదనపు ఖర్చును భరిస్తున్నాయి. దీంతో ఆయా సంస్థలకు రోజుకు రూ.700 కోట్ల మేర, నెలకు రూ.30 వేల కోట్ల మేర నష్టం వాటిల్లుతోందట . ముడి చమురు సంక్షభం కారణంగా ప్రపంచంలోని పలు దేశాల్లో చమురు ధరలు భారీగా పెరిగాయి . స్పెయిన్‌లో అత్యధికంగా 34 శాతం మేర పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. ఇక, జపాన్, ఇటలీ, ఇజ్రాయెల్‌లో 30 శాతం, జర్మనీలో 27 శాతం, బ్రిటన్‌లో 22 శాతం మేర చమురు ధరలు పెరిగాయి. మన దేశంలో మాత్రం చమురు ధరలు పెరగకుండా ప్రభుత్వం నియంత్రిస్తోంది. పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని పది శాతం మేర తగ్గించింది.

# ఎస్‌బీఐ లాభం రూ.19,684 కోట్లు




**క్యూ4లో 6 శాతం వృద్ధి.. ఒక్కో షేరుకు రూ.17.35 డివిడెండ్**

న్యూఢిల్లీ: దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) 2025-26 ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికాని (క్యూ4)కి స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన రూ.19,684 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో బ్యాంకు ఆర్జించిన రూ.18,643 కోట్ల కన్నా ఇది 6 శాతం ఎక్కువ. మార్చి త్రైమాసికంలో బ్యాంకు మొత్తం ఆదాయం రూ.1,43,876 కోట్ల నుంచి రూ.1,40,412 కోట్లకు తగ్గింది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంకు రూ.1,23,098 కోట్ల వడ్డీ ఆదాయాన్ని ఆర్జించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆర్జించిన వడ్డీ ఆదాయం రూ.1,19,666 కోట్లుగా ఉంది. బ్యాంకు స్థూల నిరర్ధక ఆస్తులు (ఎన్‌పీఏ) 1.82 శాతం నుంచి 1.49 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పీఏలు కూడా 0.47 శాతం నుంచి 0.39 శాతానికి చేరాయి. ఇక కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన క్యూ4లో ఎస్‌బీఐ నికర లాభం రూ.19,600.46 కోట్ల నుంచి రూ.19,648.87 కోట్లకు పెరిగింది. మొత్తం ఆదాయం రూ.1,79,562 కోట్ల నుంచి రూ.1,81,079 కోట్లకు పెరిగింది. కాగా మొత్తం 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 13 శాతం వృద్ధితో రూ.80,032 కోట్ల స్టాండ్‌ఎలోన్ నికర లాభాన్ని బ్యాంకు ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరంలో లాభం రూ.70,901 కోట్లుగా ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.1 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుకు రూ.17.35 డివిడెండ్‌ను బ్యాంకు బోర్డు ప్రకటించింది.

**సవాళ్లు కొనసాగితే ఇబ్బందే..**

పశ్చిమాసియా యుద్ధం వంటి ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ 2026-27 ఆర్థిక సంవత్సరానికి తమ రుణ వృద్ధి లక్ష్యం 13-15 శాతంగానే కొనసాగిస్తున్నట్లు ఎస్‌బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి తెలిపారు. అయితే ఈ సవాళ్లు మరో ఆరు నెలల పాటు కొనసాగితే మాత్రం భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం తమ వద్ద రూ.5.5 లక్షల కోట్ల వరకు రుణ ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కార్పొరేట్ రుణగ్రహీతలు జూలై నాటికి తమ మూలధన వ్యయంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్నారు. యుద్ధ ప్రభావం తీవ్రంగా కాకపోయినా విస్తృతంగా ఉందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.

**కొత్తగా 6,000 నియామకాలు**

ఎస్‌బీఐలో ప్రస్తుతం 2.45 లక్షల మంది ఉద్యోగులు ఉండగా.. కొత్తగా 6,000 మంది వరకు నియమించుకోనున్నట్లు సీఎస్ శెట్టి తెలిపారు. సైబర్ సెక్యూరిటీలో ఎక్కువ నియామకాలుంటాయన్నారు. మైథోస్ సవాళ్లను ఎదుర్కోవడానికి బ్యాంకులు.. ఆర్‌బీఐ, ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాయని చెప్పారు. సైబర్ సెక్యూరిటీకి సంబంధించి ఎస్‌బీఐ ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తోందన్నారు.

# 2026-27లో రూ.7,500 కోట్ల పెట్టుబడులు




న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27)లో రూ.7,500 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు హ్యుండయ్ మోటార్స్ ఇండియా లిమిటెడ్ (హెచ్ఎంఐఎల్) ప్రకటించింది. ఈ పెట్టుబడుల్లో 40-50 శాతం మొత్తాలను కొత్త ఉత్పత్తుల అభివృద్ధి కోసం కేటాయించనుండగా మిగిలిన మొత్తాలను చెన్నై, పుణె ప్లాంట్ల సామర్థ్య విస్తరణకు వినియోగించనున్నట్లు సంస్థ ఎండీ, సీఈఓ తరుణ్ గార్గ్ వెల్లడించారు. 2030 నాటికి కంపెనీ ఉత్పత్తి సామర్థ్యాన్ని 11.4 లక్షల యూనిట్లకు చేర్చాలని చూస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా దేశీయ ఆటోమొబైల్ మార్కెట్లో మళ్లీ రెండో స్థానాన్ని చేజిక్కించుకోవటం తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ ఏడాదిలో మార్కెట్లోకి రెండు కొత్త ఎస్‌యూవీలను కూడా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. వీటిలో ఒకటి ఎలక్ట్రిక్ కాంపాక్ట్ ఎస్‌యూవీ కాగా.. మరొకటి పెట్రోల్/డీజిల్ (ఐసీఈ) ఆధారిత ఎస్‌యూవీగా ఉండనుందన్నారు.

# క్రికెట్‌లో కలకలం..జైస్వాల్, షఫాలీ వర్మలకు నోటీసులు




హైదరాబాద్ : భారత క్రికెట్‌లో కలకలం రేగింది. టీమిండియా యువ సంచలనాలు, స్టార్ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, షఫాలీ వర్మలకు జాతీయ యాంటీ-డోపింగ్ ఏజెన్సీ (నాడా) నోటీసులు జారీ చేసింది. డోప్ టెస్టింగ్ కోసం నిర్దేశిత సమయంలో అందుబాటులో లేకపోవడంతో 'వేర్‌అబౌట్స్ ఫెయిల్యూర్' కింద వారిపై ఈ చర్యలు తీసుకుంది. ఈ విషయంపై బీసీసీఐ, ఐసీసీలకు కూడా 'నాడా' సమాచారం అందించింది. నాడా నిబంధనల ప్రకారం 'రిజిస్టర్డ్ టెస్టింగ్ పూల్ (ఆర్‌టీపీ)'లో ఉన్న క్రీడాకారులు తాము డోప్ పరీక్షల కోసం అందుబాటులో ఉండే ప్రదేశం, ఒక గంట సమయం గురించి ముందుగానే సమాచారం ఇవ్వాలి. అయితే, 2025 నవంబర్ 7న డోపింగ్ కంట్రోల్ అధికారులు శాంపిల్ సేకరణకు వెళ్లినప్పుడు షఫాలీ వర్మ తాను పేర్కొన్న ప్రదేశంలో లేరు. అలాగే, 2025 డిసెంబర్ 17న యశస్వి జైస్వాల్ కూడా అందుబాటులో లేనట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనల అనంతరం 2026 ఫిబ్రవరిలో 'నాడా' వారి నుంచి వివరణ కోరినప్పటికీ, ఇద్దరు ఆటగాళ్ల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో నాడా దీన్ని అధికారికంగా 'మిస్డ్ టెస్ట్'గా నమోదు చేసింది. ప్రస్తుతం తమ గైర్హాజరుకు సరైన కారణం చెప్పేందుకు ఇద్దరికీ ఏడు రోజుల తుది గడువు ఇచ్చింది. యాంటీ-డోపింగ్ నిబంధనల ప్రకారం 12 నెలల వ్యవధిలో మూడుసార్లు 'వేర్‌అబౌట్స్ ఫెయిల్యూర్స్'కు పాల్పడితే, దానిని తీవ్రమైన ఉల్లంఘనగా పరిగణిస్తారు. ఒకవేళ నేరం రుజువై, క్రీడాకారులు తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోలేకపోతే, రెండేళ్ల వరకు నిషేధానికి గురయ్యే ప్రమాదం ఉంటుంది. ప్రస్తుతం జైస్వాల్, షఫాలీలకు ఇది మొదటి తప్పిదం అయినప్పటికీ, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉంది.

# స్కాట్లాండ్ జట్టులో చేరిన బాబర్ ఆజం క్లోజ్ ఫ్రెండ్




స్పోర్ట్స్ డెస్క్: పాకిస్థాన్ స్టార్ బ్యాటర్లలో ఒకరైన బాబర్ ఆజాంకు అత్యంత సన్నిహితుడైన అజహర్ అలీ స్కాట్లాండ్ క్రికెట్ జట్టులో చేరాడు. త్వరలో నేపాల్‌లో జరిగే ఐసీసీ క్రికెట్ వరల్డ్‌కప్ లీగ్-2 టోర్నీ కోసం ఆ జట్టు బ్యాక్‌రూమ్ స్టాఫ్ కన్సల్టెంట్‌గా చేరాడు. ఈ టోర్నీలో స్కాట్లాండ్ , నేపాల్‌తో పాటు అమెరికా పాల్గొం టుంది. ప్రస్తుతం క్రికెట్ వరల్డ్‌కప్ లీగ్-2 పట్టికలో రెండవ స్థానంలో ఉన్న స్కాట్లాండ్, వచ్చే ఏడాది జరిగే ఐసీసీ పురుషుల క్రికెట్ ప్రపంచ కప్ గ్లోబల్ క్వాలిఫైయర్‌కు అర్హత సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో స్కాట్లాండ్ క్రికెట్ బోర్డు జట్టులో కీలక మార్పులు చేస్తుంది. ఇక అజహర్ అలీ విషయానికి వస్తే.. ఇతడు పాకిస్థాన్ జట్టుకు కెప్టెన్ గా కూడా వ్యవహరించాడు. 2010-22 మధ్యలో పాక్ తరఫున కీలక బ్యాటర్‌గా ఉన్న అలీ.. రిటైర్మెంట్ అనంతరం పాక్ జాతీయ జట్టు సెలెక్టర్‌గా పని చేశాడు. అతడి క్రికెట్ కెరీర్‌లో 97 టెస్టులు, 53 వన్డేలు ఆడి.. దాదాపు 9,000 పరుగులు చేశాడు. ఇందులో ఓ ట్రిపుల్ సెంచరీ సహా 21 సెంచరీలు, 47 హాఫ్ సెంచరీలు ఉ న్నాయి. ప్రస్తుత పాక్ స్టార్ ప్లేయర్ బాబర్ ఆజంతో అలీకి ప్రత్యేక అనుబంధం ఉంది. 2016లో వెస్టిండీస్‌పై బాబర్ వరుస గా మూడు వన్డే సెంచరీలు సాధించిన సమయ ంలో అలీ జట్టు పాక్ కెప్టెన్‌గా ఉన్నాడు. అలాగే 2017 ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన పాక్ జట్టులో వీరిద్దరు కీలక సభ్యులు.

**సీడబ్ల్యూసీఎల్- 2 కోసం స్కాట్లాండ్ జట్టు:**

రిచీ బెరింగ్టన్ (కెప్టెన్), మాథ్యూ క్రాస్, బ్రాడ్లీ కర్రీ, జాస్పర్ డేవిడ్సన్, ఆలివర్ డేవిడ్సన్, మైఖేల్ ఇంగ్లిష్, ఓవెన్ గౌల్డ్, జాక్ జార్విస్, ఓలీ జోన్స్, మైఖేల్ లీస్క్, ఫిన్లే మెక్‌క్రీత్, బ్రాండన్ మెక్‌ముల్లెన్, జార్జ్ మున్సే, సఫ్యాన్ షరీఫ్ మరియు మార్క్ వాట్.

# స్పోర్ట్స్

## కోల్‌కతా ప్లే ఆఫ్స్‌కు వస్తే ఆపడం చాలా కష్టం: రవిచంద్రన్ అశ్విన్



ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026 ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. లీగ్ దశలో మరో 19 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. కాగా ఇప్పటి వరకు ఒక్క టీమ్ కూడా ప్లే ఆఫ్స్‌కు చేరుకోలేదు. ప్లే ఆఫ్స్ బెర్తుల కోసం జట్లు గట్టిపోటీ నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించే జట్ల గురించి టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడాడు. ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ ప్లే ఆఫ్స్ రేసులోకి రావడం కష్టమేనని అభిప్రాయం వ్యక్తం చేశాడు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు 'ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరుకునేలా కనిపించడం లేదు. కేకేఆర్ కూడా ఈ రేసులో వెనుకబడిపోతుందని అనుకుంటున్నాను. ఒకవేళ కోల్‌కతా అర్హత సాధిస్తే ఆ జట్టును ఆపడం చాలా కష్టం. టోర్నీ ఆరంభంలో వరుస పరాజయాలు చవిచూసిన కేకేఆర్.. ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుంది. ఇతర జట్లకు గట్టి పోటినిస్తోంది. ప్లేయర్లు అద్భుత ప్రదర్శనలు చేయడం వల్లే గతంలో కేకేఆర్ మూడు టైటిళ్లను సాధించింది. లీగ్ దశ ముగిసి సరికి సన్‌రైజర్స్ హైదరాబాద్, ఆర్సీబీ టాప్ 2లో నిలుస్తాయని అనుకుంటున్నా. గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్‌లలో ఏవైనా రెండు జట్లు మూడు, నాలుగు స్థానాల్లో ఉంటాయి. చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు రావాలంటే మిగిలిన నాలుగు మ్యాచుల్లో మూడు గెలవాలి. లఖ్‌నవూతో జరగనున్న రెండు మ్యాచుల్లో సీఎస్కే విజయం సాధిస్తే కచ్చితంగా ప్లే ఆఫ్స్ చేరుతుంది' అని అశ్విన్ విశ్లేషించాడు. ఇదిలా ఉంటే, ప్రస్తుతం ఎస్ఆర్‌హెచ్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. పంజాబ్, ఆర్సీబీ, రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. పదింట్లో నాలుగు గెలిచిన కేకేఆర్ ఏడో స్థానంలో ఉంది. కాగా ఎంఐ, లఖ్‌నవూ ప్లే ఆఫ్స్ ఆశలు దాదాపు గల్లంతు అయినట్లే! ఆ రెండు జట్లు పట్టికలో అట్టడుగు స్థానాల్లో ఉన్నాయి.

# వాస్తవ జీవితం ఆధారంగా తెరకెక్కిన రాయవలస



కార్తిక్ జయంతిని హీరోగా పరి చయం చేస్తూ రే సన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ 'రాయవలస. ఈ చిత్రాన్ని గోపీ కృష్ణ జె నిర్మించగా, మహిళా దర్శకురాలు రాధిక జయంతి దర్శకత్వం వహించారు. 'లవ్ టైడ్ బై ఫేట్అనే ట్యాగ్లైన్ వస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ టీజర్ లాంచ్ ఈవెంటును ఘనంగా నిర్వహించారు. ఈ ఈవెంట్లో ఆకాష్ జగన్నాథ్ మాట్లాడుతూ, 'టీజర్ చాలా బాగుంది. కార్తీక్ హీరోగా, వాళ్ల అమ్మ డైరెక్టర్గా, వాళ్ల నాన్న ప్రొడ్యూసర్గా ఉండడం చాలా క్రేజీగా అనిపించింది. కార్తీక్ చాలా టాలెంటెడ్. యాక్టింగ్, సింగింగ్, ప్రొడక్షన్ ఇలా అన్ని విషయాల్లో తనకు పూర్తి అవగాహన ఉంది. హీరోగా తనకి ఇది పెద్ద స్టెప్ అవ్వాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. 'ఈ సినిమా చాలా ప్రత్యేకంగా ఉంది. కార్తీక్ని వాళ్ల తల్లిదండ్రులే ప్రొడ్యూస్ చేస్తూ డైరెక్ట్ చేయడం విశేషం. 11 ఏళ్లుగా వీళ్ల షార్ట్ ఫిలిమ్స్, మ్యూజిక్ వీడియోలు, వెబ్ సిరీస్లు చేస్తూ ఇప్పుడు సినిమాతో వస్తున్నారు. ఇలాంటి క్వాలిటీని నేను గత పదిహేనేళ్లుగా ఏ ఎన్నారైలోనూ చూడలేదు. తప్పకుండా వాళ్లు పడిన కష్టానికి ఫలితం ఉంటుందని నమ్ముతున్నానుఅని కేవల్ దామోదర్ ప్రసాద్ చెప్పారు. హీరో కార్తీక్ మాట్లాడుతూ,'టీజర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. 'రాయవలస' రియల్ లైఫ్ ఆధారంగా తీసుకున్న స్టోరీ. దానికి అందరూ కనెక్ట్ అవుతారని, ఆదరిస్తారని నమ్ముతున్నాను. ఇంటర్వెల్, క్లైమాక్స్ ఈ సినిమాకి హార్ట్. ఖచ్చితంగా మీకు నచ్చుతుంది అని అన్నారు. హీరోయిన్ శ్రీష మాట్లాడుతూ,'ఇది మంచి విలేజ్ డ్రామా. చాలా కొత్త కథతో వస్తోంది. నన్ను ఈ సినిమాలో రాణి పాత్రలో నమ్మి ఈ అవకాశాన్ని ఇచ్చిన రాధికకి ధన్యవాదాలుఅని తెలిపారు. నిర్మాత గోపీకృష్ణ మాట్లాడుతూ,' రేసన్ ప్రొడక్షన్స్ను మేము పదేళ్ల క్రితమే మొదలుపెట్టాము. షార్ట్ ఫిలిమ్స్, వెబ్ సిరీస్లు, ఇండిపెండెంట్ సాంగ్స్ చేశాము. ఫైనల్గా ఇప్పుడు థియేటర్ మూవీతో వస్తున్నాము అని అన్నారు. నేను చేసిన 'మాయ' ఫిలింకి యూఎస్లో మంచి అప్లాజ్ వచ్చింది. సినిమా తీయాలనుకున్నప్పుడు చాలా కథలు విన్నాం. రాఖీ చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. ఈ సినిమాతో 'రాయవలస' రాధికగా గుర్తింపు తెచ్చుకుంటానని నమ్మకం ఉంది. మా వారికి కథ నచ్చి ప్రొడ్యూస్ చేద్దామని చాలా ఎంకరేజ్ చేశారు. నా కలని, మా అబ్బాయి కలని నెరవేర్చడానికి మా వారు ఎంతగానో సపోర్ట్ చేశారు. విజువల్స్, మ్యూజిక్ అన్నీ పర్ఫెక్ట్గా వచ్చాయి. ఇందులో ఐదు పాటలు ఉన్నాయి. అన్నీ కథకి తగ్గట్టుగానే ఉంటాయి.

# స్టెప్పులు వేయించే లబ్బరు బొమ్మ

భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్ల మీద కంద్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన నిర్మిస్తున్న చిత్రం 'అనకాపల్లి'. ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహిస్తున్నారు. విక్రమ్ సహిదేవ్, సంధ్య వశిష్ట జంటగా నటించారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లేని అందించడమే కాకుండా త్రినాథరావు నక్కి ఓ ముఖ్య పాత్రను కూడా పోషించారు. తాజాగా ఈ సినిమా నుంచి 'లబ్బరు బొమ్మ' అంటూ సాగే ఈ ఐటమ్ సాంగ్ రిలీజ్ అయ్యింది. ఇందులో తారక్ పొన్నప్ప స్టెప్పులు, నందినీ రాయ్ అందాలు ప్రేక్షకుల్ని కట్టి పడేసేలా ఉన్నాయి. రాంబాబు గోశాల సాహిత్యం ఎంతో ఫన్నీగా ఉండటంతో పాటు, దేవ్ జండ్ క్యాచీ ట్యూన్ ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. శ్రీ కృష్ణ, సాహితీ చాగంటి గాత్రం మరింత స్పెషల్ అట్రాక్షన్, యశ్ మాస్టర్ కొరియోగ్రఫీతో ఈ పాట మరింత ప్రత్యేకంగా మారింది అని మేకర్స్ తెలిపారు.



ఇప్పటికే 'అమ్మోరు దిగినాది' అనే పాట యూట్యూబ్లో ట్రెండ్ అవుతోంది. ఇక ఈ 'లబ్బరు బొమ్మ' కూడా చార్ట్ బస్టర్గా నిలిచేలా ఉంది. మాస్ ఆడియెన్స్కి నచ్చే యాక్షన్ సీక్వెన్స్, యూత్ మెచ్చే లవ్ ట్రాక్, ఫ్యామిలీ ఆడియెన్స్కి కనెక్ట్ అయ్యే ఎమోషనల్ కంటెంట్తో ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్ప, త్రినాధ రావు నక్కిన, ఇంద్రజ అబ్సర్, మహబూబ్ బాషా, శ్రీనివాస్ వడ్లమాని, కాంద్రేగుల నాయుడు, నందిని రాయ్, సంగీత క్రిష్ తదితరులు నటిస్తున్న ఈ సినిమాకి సహ నిర్మాత: కందేగుల కుమార్ రాజా, డీఓపీ : మాయా. వి, సంగీతం: దేవ్ జండ్, ఎడిటర్: శ్రీకృష్ణ అట్టలూరి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సెత్రామరాజు మల్లెల, సంభాషణలు: ఉదయ్ భాగవతుల, ప్రొడక్షన్ డిజైనర్: రఘు కులకర్ణి.

# 'పవర్ పేట'లో సేనాపతి రవిగా..



విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నేతృత్వంలోని ప్రముఖ బ్యానర్ 70ఎంఎం ఎంటర్టైన్మెంట్స్ నుంచి మరో క్రేజీ ప్రాజెక్ట్ రాబోతుంది. సందీప్ కిషన్ కథానాయకుడిగా నటిస్తుండగా, రచయిత నుంచి దర్శకుడిగా మారిన కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ కిషన్ పుట్టినరోజు సందర్భంగా 'పవర్ పేట చిత్ర నిర్మాతలు ఆకట్టుకునే గ్లింప్స్ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ థియేటర్లో ఫస్ట్ డే ఫస్ట్ షో హంగామాతో హై వోల్టేజ్ మూడ్లో ప్రారంభ ˘మవుతుంది. అభిమానుల అరుపు లు, సంబరాల మధ్య హీరో ఎంట్రీ, సిగరెట్ తాగుతూ సింహం గురించి పవర్ఫుల్ డైలాగ్ చెప్పడం అలరించింది. ఆ తర్వాత ఆ నేల స్వభావం, దానికి శక్తినిచ్చే మనుషుల గురించి చెబుతూ తన పాత్ర ఇంటెన్స్ చూపించారు. థియేటర్ స్క్రీన్పై బాణాసంచా విసిరే సీన్తో గ్లింప్స్ మరింత మాస్ ఫీల్ను అందించింది. సేనాపతి రవి అనే పాత్ర పేరును రివీల్ చేయడం ద్వారా ఆ క్యారెక్టర్లోని డామినేషన్, ఇంటెన్సిటీని సూచించారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే ఫస్ట్ షెడ్యూల్ విజయవంతంగా పూర్తయింది.



# వైవిధ్యమైన సైకలాజికల్ థ్రిల్లర్

వెంకటేష్ మహా దర్శకత్వంలో సత్యదేవ్ హీరోగా నటిస్తున్న సైకలాజికల్ థ్రిల్లర్ 'రావు బహదూర్'. వెంకటేష్ మహా దర్శకత్వం వహించడమే కాకుండా కథ, ఎడిటింగ్ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏంఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మించాయి. తాజాగా మేకర్స్ ఈ చిత్రాన్ని జూలై 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. లీజ్ డేట్ పోస్టర్లో సత్యదేవ్ వయసు పైబడిన రాయల్ లుక్లో కనిపించారు. పోస్టర్ మొత్తం సైకలాజికల్ డ్రామాకు తగ్గట్టుగా ఇంటెన్స్ వాతావరణాన్ని చూపించింది. ఈ చిత్రంలో దీపా థామస్ కథానాయికగా నటిస్తుండగా, వికాస్ ముప్పాల, బాలా పరాశర్, ఆనంద్ భారతి, ప్రణయ్ వాక, మాస్టర్ కిరణ్ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకి సమర్పణ: మహేష్ బాబు, నమ్రత శిరోద్కర్ జిఎంబి ఎంటర్టైన్మెంట్, నిర్మాతలు: చింతా గోపాలకృష్ణ రెడ్డి, అనురాగ్ రెడ్డి, శరత్ చంద్ర, ఎగ్జిక్యూటీవ్ ప్రొడ్యూసర్: దినేష్ యాదవ్ బి, డీఓపీ : కార్తీక్ పర్మార్, సంగీతం: స్మరణ్ సాయి, ప్రొడక్షన్ డిజైనర్: రోహన్ సింగ్.



# 'ఐ యామ్ గేమ్- రిలీజ్ డేట్ ఫిక్స్

దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న 'ఐ యామ్ గేమ్' ప్రస్తుతం ప్రేక్షకుల్లో భారీ అంచనాలు క్రియేట్ చేస్తున్న చిత్రాల్లో ఒకటిగా మారింది. దక్షిణ భారతదేశంలోని 100కి పైగా లొకేషన్లలో షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. తాజాగా దుల్కర్ సల్మాన్ ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాల గురించి మాట్లాడుతూ,' నా కెరీర్లో ఇప్పటివరకు చేసిన సినిమాల్లో ఇది అత్యంత స్టైలిష్ ఫిల్మ్. సినిమాలో నా పాత్రతో పాటు మొత్తం వరల్డ్ని చాలా మోడర్న్, స్టైలిష్గా డిజైన్ చేశారు. దర్శకుడు నహాస్ హిదాయత్ ప్రత్యేకంగా తనని ఓ కొత్త స్టైలిష్ అవతార్లో చూపించాలని భావించారు. అదే ఈ ప్రాజెక్ట్కు హైలెట్ గా మారింది- అని తెలిపారు. బ్లాక్బస్టర్ 'ఆర్డీఎక్స్' తర్వాత నహాస్ హిదాయత్ తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్ను ఆగస్టులో



ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. దుల్కర్ సల్మాన్ కెరీర్లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్గా రూపొందుతున్న ఈ చిత్రం మలయాళ సినీ పరిశ్రమలో కూడా అత్యంత పెద్ద రిలీజ్లలో ఒకటిగా నిలవనుంది. వే ఫారర్ ఫిలిమ్స్ బ్యానర్పై దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. షహబాస్ రషీద్, ఆదర్శ్ సుకుమారన్ కథా రచన అందించారు. 'లోకా' వంటి మెగా బ్లాక్బస్టర్ తర్వాత వే ఫారర్ ఫిలిమ్స్ నుంచి వస్తున్న తదుపరి చిత్రం ఇదే. దుల్కర్ 40వ చిత్రంగా తెరకెక్కుతున్న దీన్ని భారీ స్థాయిలో పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com